# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 20, అక్టోబర్ 2025 | 16 పేజీలు




## తస్మాత్ జాగ్రత్త..!

దీపావళి పండుగ పూట కారాదు విషాదం

అనుమతులు లేకుండా బాణాసంచా

దుకాణాలు ఏర్పాటు

పర్యవేక్షించని అధికారులు

ఇండ్ల మధ్యలో నే బాణాసంచా విక్రయాలు

ఏటా వస్తున్న ఆనవాయితి

ప్రమాదాలు జరుగక ముందే నివారించాలి

కోనరావుపేట రూరల్, ప్రభాతవార్త:

2వ పేజీలో...



# కోటి కాంతులీను వేళ

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగ దీపావళి..మన సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా వెలుగొందే పండుగ ఇందులో ఆనందోత్సహాలతో కుల,మత వర్గాలకు ఆతీతంగా అందరు జరుపుకునే పండుగే దివ్యదీప్తుల దీపావళి పండుగ. నరకాసురుడనే రాక్షసున్ని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళిని చేసుకుంటారని పురణాలు చెబుతున్నాయి. చీకటిని పారదోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా విజయానికి ప్రతీకగా దీపావళిని జరుపుకుంటారు.



నేడు వెలుగు జిలుగుల దీపావళి...

2 లో..



2 లో..

# పార్టీ ద్రోహులను.. శిక్షించండి

**మల్లోజుల, ఆశన్నలు పార్టీకి ద్రోహం చేసారు**

**మావోయిస్టు కేంద్ర అధికార ప్రతినిధి అభయ్**

**జమ్మికుంట/హుజురాబాద్, అక్టోబర్ 19,(ప్రభాతవార్త)**

మల్లోజుల ఆశన్నలు విప్లవ ద్రోహులుగా, పార్టీ విచ్చిన్నకులుగా, విప్లవ ప్రతిఘాతకులుగా మారి శత్రువుకు లొంగిపోయారని వారిని పార్టీ అనుచరులకు తగిన శిక్ష విధించాల్సిందిగా మావోయిస్టు కేంద్ర అధికార ప్రతినిధి అభయ్ పిలుపునిచ్చారు.ఈ మేరుకు పత్రికలకు లేఖ విడుదల చేసారు.మల్లోజుల ఆశన్న ముఠాను పార్టీ నుండి బహిష్కరిస్తున్నాం. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు వివేక్, డీకే ఎస్.జెడ్.సీ. ప్రత్యమ్నాయ సభ్యురాలు దీప ( రనిత ) 10 మంది డివిజనల్ కమిటీ కంపెనీ పార్టీకమిటీ సభ్యులు, పార్టీ సభ్యులు, పీ.ఎల్.జీ.ఏ. సభ్యులు మొత్తం 61 మంది అక్టోబర్ 14 నాడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో గడ్చిరోలీలో పోలీసులకు



2వ పేజీలో...

# ప్రజల ఆకాంక్ష, ఏకాభిప్రాయానికి.. సూచిక

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త**

బీసీ రిజర్వేషన్ ప్రజల ఆకాంక్ష రాజకీయ పార్టీల ఏకాభిప్రాయానికి ఇది సూచిక అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం వేములవాడలో విధుశేఖర భారతి ధర్మ విజయ యాత్రలో పాల్గొనడానికి వేములవాడకు వెళ్ళే క్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పార్టీ శ్రేణులను రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూనిన్నటిరోజు తెలంగాణా బి.సి.జేఏసి ఐక్యకార్యాచరణ పిలుపునిచ్చిన బందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజల సహకారంతో బంద్




విజయవంతమైనదిఅన్నారు. ప్రజల ఆకాంక్ష రాజకీయ పార్టీల ఏకాభిప్రాయానికి ఇది సూచిక అని అన్నారు.ఇప్పటికైనా తెలంగాణ ప్రజల ఆకాంక్షను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గ్రహించాలన్నారు.రాజ్యాంగంలో యాభైశాతం పరిమితి లేనప్పటికీ గతంలో ఈ డబ్ల్యూ ఎస్

## కోటి కాంతులీను వేళ..

(మొదటి పేజీ తరువాయి..)

దీపా మాలికల శోభతో వెలుగొందే గృహాలు, ఆనంద కోలాహలంతో వెల్లివిరిసే ఆబాల గోపాలం, నూతన వస్త్రాలంకరణ, పిండి వంటల గుమగుమలు, బాణసంచా చప్పుళ్లు ఈ దీపావళికి సోయగాలుగా నిలుస్తాయి. ఈ పండుగ ప్రతి ఏటా ఆశ్వయుజ అమావాస్య రోజున వస్తుంది. దీపావళి పండుగను పెద్దలు, చిన్నలు, మహిళలు, పురుషులు ఉన్నవారు, లేని వారు అంత ఉత్సాహంగా జరుపుకునే ఒకేఒక పండు దీపావళి. పిల్లలు టపాసుల కాల్చే సందడిలో ఉంటే పెద్దలు పూజ కార్యక్రమాలలో ఉంటారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సోమవారం దీపావళి పర్వదినాన్ని జరుపుకునేందుకు సర్వం సిద్ధం చేసుకున్నారు. ఇండ్ల ముందు కాంతులీనే దీపాలు, చీకటి కమ్మిన ఆకాశంలో వెలుగులు చిమ్మే తారాజువ్వల తళుకులు, చిటపట చిందులేసే కాకరపువ్వోత్తులు, ఆనందంతో ఎగిసిపడే హృదయాలను ప్రతి పలించే చిచ్చుబుడ్లు, చెడును చేదించడానికి సమాయత్తమైన విష్ణుచక్రాలు, అవని తలాన ఆనందం చిందులు వేస్తున్నట్లు తిరిగే భూచక్రాలు కనువిందు చేస్తాయి. ఈ వెలుగుల పండుగకు కొత్తకొత్త రకాల బాణాసంచా వెలుగులు నింపనున్నాయి. అనేక కంపనీలు కొత్తకొత్త రకాల బాణాసంచాతో మార్కెట్‌ను ముంచెత్తనున్నాయి. బాణాసాంచా కాల్చేటపుడు తగిన జాగ్రత్తలు తప్పని సరిగా తీసుకోవాలి. పిల్లలు టపాసులు కాల్చేటపుడు పెద్దలు దగ్గర ఉండాలి. కండ్లు, చెవులకు రక్షణ కోసం కల్పించుకోవాలి. పొగ ఎక్కువగా పీల్చకుండ జాగ్రత్త పడాలి. టపాసులు కాల్చిన తరువాత శుభ్రంగా చేతులను కడుగుకోవాలి. పొగతో ఇతరులు ఇబ్బందులు పడకుండ చూసుకోవాలి. దీపావళి పండుగను పురస్కరించుకుని మానేరు నది తీరంలో టపాసుల దుకాణాలు వెలిశాయి. జనంతో స్వీట్ దుకాణాలు కిటకిటలాడుతున్నాయి. వ్యాపారులు తమతమ దుకాణాలను అందంగా పూలతో అలంకరించి లక్ష్మీదేవికి పూజలు నిర్వహించనున్నారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా దీపావళిని ఘనంగా జరుపుకునేందుకు ప్రజలు ఏర్పాట్లు చేసుకున్నారు.

## పార్టీ ద్రోహులను శిక్షించండి


(మొదటి పేజీ తరువాయి..)

లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసారు. పార్టీకి విప్లవ ప్రజలకు చెందిన 50 తుపాకుల్ని శత్రువుకు అప్పగించారు. ఈ లొంగుబాటు విప్లవ ద్రోహం, పార్టీ విచ్ఛిన్నకర చర్య అని అభివర్ణించారు. 2011 చివరి నుండి గడ్డు స్థితిని ఎదుర్కొంటూ వచ్చిన దండకారణ్య విప్లవోద్యమం, దేశవ్యాప్త విప్లవోద్యమం 2018 నాటికి తాత్కాలిక వెనకంజకు గురయ్యాయి. అప్పటినుండి మల్లోజులలో రాజకీయ బలహీనతలు బయటపడుతూ వచ్చాయి. 2020 డిసెంబర్ లో జరిగిన కేంద్రకమిటీ సమావేశంలో సోను దండకారణ్య విప్లవ ఆచరణలోని కొన్ని లోపాలపై స్వీయాత్మక విశ్లేషణతో కూడిన నిర్ధారణలు చేస్తూ ఒక పత్రాన్ని ప్రవేశపెట్టాడు. దాన్ని కేంద్రకమిటీ తిరస్కరించింది. ఆ తర్వాత ఎప్పటికపుడు జరుగుతూ వచ్చిన కేంద్రకమిటీ (సీసీ), పొలిట్ బ్యూరో (పీబీ) సమావేశాల్లో ఆయనలోని తప్పుడు రాజకీయ భావాలను విమర్శించి, సరిదిద్దడానికి సెంట్రల్ కమిటీ కృషి చేసింది అయినా 2011లో జరిగిన దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్లీనం మల్లోజుల వ్యక్తివాదాన్ని అహంభావాన్ని, తీవ్రమైన పెత్తందారీతనాన్ని (బ్యురాక్రసీని) తీవ్రంగా విమర్శించి, వాటిని సరిదిద్దుకోవాలని కోరింది. ఆ తర్వాత జరుగుతూ వచ్చిన డీకే ఎస్.జెడ్.సీ. సమావేశాల్లో ఎస్. జెడ్.సీ. సభ్యులు ఆయన్ను విమర్శించారు. 2025 మే నెలలో జరిగిన కగార్ దాడిలో మా పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబాల కేశవరావు ( బసవరాజు ) చనిపోయిన తర్వాత సోనులో దీర్ఘకాలంగా పేరుకుపోయిన సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ బలహీనతలు గుణాత్మక మార్పును సంతరించుకుని శత్రువు ముందు మోకరిల్లేలా చేసాయి. 2024 జనవరి నుండి మొదలయిన విప్లవ ప్రతిఘాతక కగార్ యుద్ధంతో విప్లవకారులందరు, విప్లవ ప్రజలందరు ప్రతిరోజూ శత్రు దాడులను ఎదుర్కొంటూ పనిచేసే పరిస్థితి ఏర్పడింది. పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బసవరాజు అమరత్వం తర్వాత విప్లవోద్యమానికి నాయకత్వాన్ని అందించడమంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న కగార్ యుద్ధాన్ని, ప్రాణాంతక చుట్టుముట్టిమట్టుబెట్టే దాడులను ప్రతిఘటిస్తూ ప్రతిరోజూ ప్రాణ త్యాగానికి సిద్ధపడి నిబ్బరంగా నిలబడే స్థితిగా మారింది. సోనులో పెరుగుతూ వచ్చిన స్వార్థం ఆ త్యాగానికి సిద్ధపడని స్థితికి ప్రాణభీతికి దారితీసింది. ఈ విషయాన్ని నిజాయితీతో అంగీకరించడానికి ఆయన సిద్ధపడలేదు. కానీ ఆయన తనలో దీర్ఘకాలంగా ఉన్న అహంభావాన్ని సరిదిద్దుకొని ఫలితంగా తన బలహీనతలకు, ప్రాణభీతికి ముసుగు కప్పి పార్టీ అనుసరిస్తున్న తప్పుడు రాజకీయ సైనిక పంథా (వ్యూహం) ఫలితంగా భారత విప్లవోద్యమం ఓటమి పాలయ్యే స్థితికి దారి తీసిందని, ఈ స్థితిలో ఆయుధాల్ని శత్రువుకు అప్పగించి, తాత్కాలిక సాయుధ పోరాట విరమణ చేయడం మినహా మరో మార్గం లేదనే మితవాద అవకాశవాద, రివిజనిస్టు వైఖరితో కూడిన లొంగుబాటు పత్రికా ప్రకటనను విడుదల చేసాడు. నిజాయితీ కలిగిన విప్లవకారులు ఎవరయినా, విప్లవతత్వం ఉన్న వారెవరయినా విప్లవోద్యమం తాత్కాలిక వెనకంజకు దారితీసిన కారణాలను మార్క్సిస్టులెనినిస్టుమావోయిస్టు విశ్లేషణ పద్ధతిని అనుసరించి విశ్లేషిస్తారు. అందుకోసం గత చరిత్రను, వర్తమాన స్థితిని, భవిష్యత్ అవకాశాలను విశ్లేషిస్తారు. వస్తుగత స్థితిని, స్వీయాత్మక స్థితిని, శత్రు బలాబలాలను, ఉద్యమ బలాబలాలను వాస్తవికంగా విశ్లేషిస్తారు. అందులో భాగంగా అంతర్జాతీయ, దేశీయ పరిస్థితులను విశ్లేషిస్తారు. కానీ ఆయన ఈ మధ్య రాసిన వ్యాసాల్లో, ప్రజలకు విజ్ఞప్తి, కాడర్లకు విజ్ఞప్తి పత్రాల్లో, సెప్టెంబర్ 15 నాడు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో దీనికి భిన్నమైన బూర్జువా స్వీయాత్మక విశ్లేషణ పద్ధతి ఉంది. పార్టీ అనుసరిస్తున్న మోలిక పంథా రాజకీయ సైనిక పంథా లేదా రాజకీయ సైనిక వ్యూహాలు తప్పు అని నిర్ధారించడానికి ప్రధానంగా మూడు కారణాలను చెప్పాడు. అలా అనేక మార్లు మితవాదం చేసాడని అన్నారు. నిజంగా సోనుకు తను రాసిన వాటిపై విశ్వాసం ఉంటే పార్టీలో ఉంటూ కేంద్రకమిటీ పొలిట్ బ్యూరో చర్చించడానికి సిద్దపడాలి. ప్రాణ త్యాగానికి సిద్దపడి విప్లవానికి నాయకత్వం వహిస్తూ తన అభిప్రాయాలను వాదనలను పార్టీతో చర్చించి కృషిచేసి ఉంటే బాగుండేదని అలా కాకుండా లొంగిపోయాడని అన్నారు. అలా కాకుండా వివిధ స్థాయి కేడర్లకు తప్పుడు సంకేతాలు ఇస్తూ పార్టీ సభ్యులలో విభేదాలు సృష్టించి విచ్ఛిన్నం చేసే చర్యలకు పూనుకున్నాడని లేఖలో తెలిపారు. అనుచరులతో లొంగిపొయిన తను ఆయుధాలు అప్పగించకుండా తప్పుచేసాడని విమర్శించారు. పార్టీకి ద్రోహం చేసిన వీరిని పార్టీ బరిష్కరించిందని అన్నారు. గత ఏడాది పథకం ప్రకారమే మల్లోజుల సహచరిని మహరాష్ట్ర ముఖ్యమంత్రి సమక్షంలో లొంగిపొయేలా చేసి అప్పటి నుండి ఆయనతో టచ్ లో ఉన్నాడని ఆరోపించారు. కోవర్టుగా మారి పార్టీ సిద్దాంతాలను పక్కన పెట్టి నూతన ఒరవడికి నాంది పలికాడని పేర్కొన్నారు. అలాంటి విప్లవ ద్రోహి అన్నారు. మల్లోజులతో లొంగిపొయిన వారందరి వలన పార్టీ నష్టమే అయినా ఆ వెనుక వెళ్లి తప్పుచేసామనే భావన ఉందన్నారు. చత్తీస్‌గఢ్ లో లొంగిపొయిన రూపేష్ రనిత భాస్కర్ ( రాజ్‌మన్ )లు కూడా పార్టీకి తీరనిద్రోహం చేసారని వారికి పార్టీ క్షమించదని అన్నారు. పార్టీ ని విచ్ఛిన్నం చేసే కుట్రదారుల వల్ల పార్టీకి నష్టంలేదని ఇలాంటి ఉద్యమ ద్రోహులు ఎంత మంది పొయినా పార్టీకి తాత్కాలిక నష్టమే తప్ప మావోయిస్టు పార్టీకి ఎన్నటికీ నష్టం ఉండదని అన్నారు. ఇలాంటి ఒడిదొడుకులను ఎన్నోసార్లు చవి చూసామని ఎంత అనిచి వేసిన ద్రోహం చేసినా పార్టీ మరింత పుంజుకుంటుందని అన్నారు. విప్లవోద్యమాన్ని పురోగమనం కోసం మరింత ఆత్మ విశ్వాసంతో ధైర్య సహసాలతో ముందుకు సాగుతామని అంతిమ విజయం ప్రజలదేనని అభయ్ పేరిట పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు.

# ప్రజల ఆకాంక్ష రాజకీయ పార్టీల కాభిప్రాయానికి సూచిక

(మొదటి పేజీ తరువాయి..)

విధానం లో పది శాతం పెంచినట్టు అమలు చేయాలన్నారు .పక్క రాష్ట్రం తమిళనాడులో ఇతర పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ సానుకూలంగా స్పందించినట్లు తెలంగాణాలో స్పందించి అమలు చేయాలన్నారు . అసెంబ్లీ లో ఒకే చెప్పి పార్లమెంట్ లో వ్యతిరేకిస్తున్న తెలంగాణా బిజెపి నాయకులు మోకాలడ్డుతున్నారని అన్నారు. బిజేపి నాయకులకు తెలంగాణలో చాలా కష్టమైన పరిస్థితి ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ , ఆర్టిపి మెంబర్



సంగీతం శ్రీనాథ్, నాయకులు సంగీతం శ్రీనివాస్ , గడ్డం నర్సయ్య, బొప్ప దేవయ్య, సూర్య దేవరాజ్ , వెంకటరమణ, ఆడెపు చంద్రకళ, ప్రభాకర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# తస్మాత్ జాగ్రత్త..!

(మొదటి పేజీ తరువాయి..)



దీపావళి పండుగ పూట ప్రతి ఇంట్లో వెలుగులు నింపాలి. కానీ పటాసు లు కాల్చే సమయం లో అజాగ్రత్త వల్ల కొన్ని కుటుంబాల్లో విషదాలు నెలకొంటున్నాయి. పండుగ పూట కొన్ని జాగ్రత్త లు తీసుకుంటే ఆ ఇంట్లో మూడు బుచక్రాలు, ఆరు చిచుబుడిల మాదిరిగా వెలుగులు విరాజీమ్ముతాయి. అందుకే పండుగ వేళ చిన్న, పెద్ద అని తేడా లేకుండా జాగ్రత్త లు తీసుకోవాలి. కోనరావుపేట మండలం లో ప్రతి యేటా దీపావళి ని పురస్కరించుకొని టపాసుల దుకాణాలు నిబంధనలకు విరుద్దంగా ఏర్పాటు చేస్తున్నారు. స్థానిక గ్రామ పంచాయతీ, ఫైర్ శాఖ, పోలీస్ శాఖ ల నుంచి అనుమతులు తీసుకోవలసి ఉండగా, వాటిని తుంగలో తొక్కి ఇండ్ల మధ్యలో నే టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసున్నారు. టపాసుల విక్రయ దారులకు అవగాహన కల్పించి, జన సముదాయం లేని ప్రదేశాలల్లో విక్రయాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. అంతేకాకుండా అనుమతులు లేని దుకాణాల పై చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా టపాసులు పెల్చే సమయంలో వచ్చే కాలుష్యంతో పర్యావరణము దెబ్బ తింటుందని పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పటాకులు కాల్చే సమయం లో వచ్చేశబ్దం మూగజీవాలకు తీవ్ర భయాన్ని కలిగిస్తుంది. కాబట్టి జంతువులకు, జనావాసాలకు దూరంగా బాణాసంచా కాల్చాలి. పక్షులు, జంతువులు, ముఖ్యంగా పెంపుడు జంతువులకు హాని కలగకుండా చర్యలు తీసుకోవాలి. మూగజీవాలకు అనుకూల వాతావరణాన్ని కల్పించాలి. ధ్వని, పొగ రహిత పటాకులను మాత్రమే ఉపయోగించాలి. పటాకులు కాల్చడమే కాకుండా బాధ్యతగా మొక్కలు నాటి గాలి కాలుష్యాన్ని నివారించేందుకు కృషి చేయాలని పర్యావరణాన్ని ప్రేమికులు విజప్తి చేస్తున్నారు. ఇంటి ముందు టపాకులు కాల్చే సమయంలో కొన్ని జాగ్రత్త లు పాటిద్దాం. బాణసంచా కాల్చే సమయంలో పిల్లలు సురక్షితంగా కలుచుతున్నారా లేదా అనే విషయాన్ని పర్యవేక్షించాలి. లైసెన్స్ పొందిన, నాణ్యమైన బాణసంచా మాత్రమే కాల్చేలా చూసుకోవాలి. బాణాసంచా కాల్చే సమయంలో సురక్షితమైన దూరం పాటించడం తోపాటు సమూహంగా కాకుండా, ఒక్కొక్కరిగా బాణసంచా కాల్చాలి. ఆరిపోని బాణసంచాను తిరిగి ఎట్టి పరిస్థితుల్లోనూ వెలిగించకుండా చర్యలు తీసుకోవాలి. మనుషులపై లేదా జంతువులపై బాణసంచా విసరకుండా, విద్యుత్ పరికరాలు, ఇతర ఇంధనం లాంటి వాటికి దూరంగా బాణాసంచా కాలచ్చేలా చూసుకోవాలి. బాణసంచా కాల్చేటప్పుడు మొబైల్ ఫోన్లను దూరంగా, నిప్పు లేదా క్రాకర్లతో వ్యవహరించేటప్పుడు మద్యం సేవించకుండా, బాణసంచా వెలిగించేటపుడు వంగి వెలిగించకుండా ఉండాలి. ఇళ్లలో, బాల్కనీల్లో, ఇరుకుగా ఉన్న ప్రదేశాల్లో బాణాసంచా కాల్చకుండా, బాణాసంచా పేల్చేసమయంలో కాటన్ దుస్తులు మాత్రమే ధరించాలి. ఒకవేళ మంటలు అంటుకుంటే శరీరానికి కాటన్ దుస్తులు రక్షణ కలిపిస్తుంది. నైలాన్ లేదా సిల్క్ దుస్తులు ధరించరాదు. బాణాసంచా కాల్చే సమయంలో చుట్టూ నీళ్లు, బకెట్, ఇసుక ఉండెలా జాగ్రత్త పడాలి. అలాగే దుకాణదారులు కొన్ని నిబంధనలు పాటించాల్సిన అవశ్యకత ఉంది. పటాకుల దుకాణాలు జనావాసాలకు దూరంగా, ఖాళీ ప్రదేశాల్లో ఏర్పాటు చేసుకోవాలి. ఖాళీ ప్రదేశానికి సంబంధించిన స్థల యజమాని నుంచి ఎన్.ఓసీ సర్టిఫికేట్ పొంది ఉండాలి. గృహసముదాయాలకు, గృహనిర్మాణలకు 50 మీటర్ల దూరంలో ఉండాలి. జనాలు రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి పటాకుల షాపులు ఏర్పాటు చేయరాదు. దుకాణాలలో అగ్ని ప్రమాదాల నివారణకు సంబంధించి తక్షణం స్పందించే విధంగా అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలు జరుగకుండా నివారించవచ్చు. దీనితో దీపావళీ పండుగ ప్రతి ఇంట్లో ఆనంద వెలుగులు నిండుతాయి.

# తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

## పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులు ఆదుకోవాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ అన్నారు. ఆదివారం సిసి పి ఐ ఎం జగిత్యాల జిల్లా కమిటీ సమావేశం ప్రజా సంఘాల జిల్లా ఆఫీసులో కోమటి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన మాట్లాడుతూ లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించి మార్కెట్ యార్డ్లలో కనీస సౌకర్యాలు కల్పించి రైతులని ఆదుకోవాలని వెన్నెల బాలకృష్ణ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, వానాకాలం సీజన్లో రైతులకు రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు పూర్తిగా వెనకబడ్డారని అన్నారు. రైతులు ప్రయివేటులో అధిక వడ్డీకి అప్పులు చేసి పంటలు సాగు చేయాల్సి వస్తుందన్నారు. వానాకాలం సీజన్లో బ్యాంకుల ద్వారా రూ.54,480 కోట్ల పంట రుణాలు పంపిణీ చేస్తామని రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ ప్రకటించిందని, కానీ రూ.44,438 కోట్లు రుణాలను మాత్రమే రైతులకు అందజేశారని తెలిపారు. రుణమాఫీ పథకం వర్తించిన రైతులకు మాత్రమే పంట రుణాలు అందజేసి, రుణమాఫీ పొందని రైతులకు మంజూరు చేయలేదని పేర్కొన్నారు. రిజర్వుబ్యాంకు ఆదేశాల ప్రకారం 18 శాతం ఇవ్వాల్సిన పంట రుణాలు 10 శాతం మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. రుణ ప్రణాళికను ప్రకటించి బ్యాంకులు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.2లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు చేయకపోవడం వలన రైతాంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో 2.50 లక్షల ఎకరాల్లో పంట నష్టాలను ప్రభుత్వం అంచనా వేసి పరిహారం చెల్లించకపోవడం విడ్డూరమని అన్నారు. ధరణిలోని లోపాలను ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తునప్పటికీ పరిష్కారం కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, కాలయాపనను నివారించి భూభారతి చట్టంలో సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం రైతాంగానికి ఉపయోగపడే విధంగా పంటల బీమా పథకాన్ని రూపొందించాలని అన్నారు. క్వింటాల్ పత్తికి రూ.475, వరికి రూ.500, కందులకు రూ.400, సోయాకు రూ.450, జొన్నలకు రూ.400, మొక్కజొన్న రూ.330 బోనస్ ఇస్తానని ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటనను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయాలని కోరారు. ఎఫ్పిఓ ద్వారా మొత్తం రైతాంగాన్ని కంపెనీలకు, బడా వ్యాపారులకు అప్పగించే విధంగా సహకార విధానాన్ని రూపొందించారని అన్నారు. సహకార రంగాన్ని కాపాడుకొని రైతుల ప్రయోజనాలు కాపాడుకునే విధంగా అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఇందురి సులోచన, ఎంఏ చౌదరి వెలమలపల్లి వెంకటాచారి, మల్యాల సురేష్, కుంచం శంకర్, బొర్రా శేఖర్, జంగిలి ఎల్లయ్య, మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లపు సుజాత బొడ్డు సుధారాణి తదితరులు పాల్గొన్నారు

# నేరాలు-దారుణాలు



## కళ్యాణ లక్ష్మి పథకం దుర్వినియోగం చేసిన వ్యక్తిపై చీటింగ్ కేసు నమోదు

### -వారం రోజులుగా గోప్యంగా ఉంచిన పోలీసులు

మంథని ప్రభాతవార్త:

ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇచ్చి కల్యాణ లక్ష్మి ౹ పథకం కింద లక్ష రూపాయలు తీసుకున్న వ్యక్తి పైన మంథని పోలీస్ స్టేషన్ లో చీటింగ్ కేసు నమోదయింది.వివరాల్లోకి వెళితే మంథని పట్టణంలోని ఎరుకల గూడెం కు చెందిన కాంట్రాక్టర్, రియల్ ఎస్టేట్ వ్యాపారి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు సోదరుడు బిఆర్ఎస్ నాయకుడైన పుట్ట ముఖేష్ బిఆర్ఎస్.పార్టీ అధికారంలో ఉండగా ప్రేమ వివాహం చేసుకున్న తన కూతురు పేరిట కళ్యాణ లక్ష్మి ౹ పథకం కింద దరఖాస్తు చేసుకునీ రెవెన్యూ అధికారుల సహకారంతో తెల్ల రేషన్ కార్డు పొందాడని పిర్యాదు దారుడు పేర్కొన్నారు. కాగా బిపిఎల్ కింద ఆదాయ సర్టిఫికెట్ పొంది భార్య పద్మ పేరిట జారీ అయిన చెక్ ద్వారా ఒక లక్ష నూట పదహార్లు లబ్ది పొంది ప్రభుత్వాన్ని మోసం చేసిన విషయంలో మంథనికి చెందిన హైకోర్టు న్యాయవాది, మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సత్యనారాయణ సమాచార హక్కు చట్టం కింద అన్ని ఆధారాలు సేకరించి జిల్లా కలెక్టర్ కు ఆధారాలతో ఫిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారులు లోతుగా విచారణ జరిపి ఇచ్చిన నివేదిక ప్రకారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంథని తహసీల్దార్ కుమారస్వామి ఈనెల 14 న మంథని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కాగా తప్పుడు సమాచారం ద్వారా ప్రభుత్వాన్ని మోసం చేసి ప్రభుత్వం నుండి లబ్ది పొందిన పుట్ట పద్మ పై మంథని పోలీసు స్టేషన్ లో 241/2025 ఎఫ్ఐఆర్ చీటింగ్ కేసు నమోదు చేశారు.కాగా మంథని పోలీసులు గత వారం రోజులుగా ఇట్టి విషయాన్ని గోప్యంగా ఉంచటం విశేషం.

## పోగొట్టుకున్న ఫోన్‌ని బాధితునికి అప్పగించిన పోలీసులు

జూలపల్లి,ప్రభాతవార్త:




జూలపల్లి స్టేషన్ జూలపల్లి గ్రామానికి చెందిన బీరయ్య అనే వ్యక్తి ఫోన్ పోగొట్టుకోవడం తో జూలపల్లి పోలీసు వారికి కంప్లైంట్ చేయగా పోలీసు వారు సిఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి ఫోన్‌ని గుర్తించి ఆదివారం జూలపల్లి పోలీసు వారు బాధితునికి ఫోన్‌ని అందజేశారు.ఈ సందర్భంగా జూలపల్లి పోలీసు వారు మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్‌ను పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని,ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉంటుందని ఈ అవకాశం ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోగలరని సూచించనైనది. అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్,అనుమానిత వస్తువులు,ఇతర విలువైన వస్తువులు గాని దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించాలి.

## క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం

చందుర్తి అక్టోబర్ 19 ప్రభాతవార్త:



క్రీడల ద్వారా మానసిక ఉల్లాస లభిస్తుందని మాజీ ఎంపీపీ తిప్పని శ్రీనివాస్ అన్నారు.చందుర్తి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం మై భారత్, ఎన్ వైకే ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్,షటిల్, చెస్, రన్నింగ్ పోటీలు విజయవంతంగా ముగిశాయి.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు నిర్వాహకులు పోంచెట్టి రాకేష్ క్రీడాకారులందరికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో నాయకులు పులి సత్యం, చిలుముల హనుమాయ్య చారి, మట్క్బా మల్లేశం, మార్త రాజు, గుగ్గిల సాగర్, రాజశేఖర్, మేడిశెట్టి శ్రీహరి, వెంగల వెంకటేష్, మెంగని అరవింద్, ఎండి ఆసిఫ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## పంటలకు మద్దతు ధర కల్పించాలి

కారేపల్లి అక్టోబర్ 19 ప్రభాతవార్త

ఆకాల వర్షాలు, చీడ పీడలను తట్టుకోని రైతు చేతికి పంట వస్తున్న దశలో రైతు మద్దతు ధర అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. సీపీఐ(ఎం), తెలంగాణ రైతు సంఘం బృందాలు ఆధ్వర్యంలో ఆదివారం కారేపల్లి మండలం మాణిక్యారం, ఎర్రబోడు గ్రామాల్లో పంటలను పరిశీలించాయి. అధిక వర్షాలతో పత్తి పంట ఎదుగుదల లేక, గిట్టబారి పోవటం, పత్తికాయ నల్లబడటంను వారు పరిశీలించారు. వరి పోలాలు చీడపీడలతో తాలు అధికంగా కనిపిస్తుందని రైతులు సీపీఐ(ఎం) నేతలకు వివరించారు. అధిక వర్షాలతో పెసర పంట చేతికి రాకుండా పోయిందనిరైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## మహాసభలను విజయవంతం చేయాలి

ప్రభాతవార్త కొనరావుపేట:

మధ్యాహ్న భోజన కార్మికుల రాష్ట్ర నాలుగువ మహాసభలను విజయవంతం చేయాలని మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా కార్యదర్శి గురిజాల శ్రీధర్ అన్నారు కోనరావుపేట మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన రంగా రాష్ట్ర 4 మహాసభల పోస్టర్ను ఆదివారం ఆవిష్కరించి ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఈనెల 26, 27 తేదీలలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో జరిగే మహాసభను మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ మహాసభలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కారం కోసం చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులు మేకల కవిత, బాలమణి, రాధా, పద్మ ,దేవవ్వ .శంకరవ్వ. సంధ్య తదితరులు పాల్గొన్నారు.



## అదృశ్యమైన యువకుడి మృతదేహం

### -బావిలో లభ్యం

చందుర్తి అక్టోబర్ 19 ప్రభాతవార్త:



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన మట్టెల తిరుపతి (35) అనే యువకుడు చందుర్తి మండలం కిష్టంపేట శివారులో వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం తిరుపతి 20 రోజుల క్రితం జరిగిన బతుకమ్మ పండుగ వేడుకల్లో భాగంగా ఇంట్లో నుండి వెళ్లి అదృశ్యమయ్యాడు. అప్పటినుండి కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు. ఆదివారం సాయంత్రం బావిలో తిరుపతి మృతదేహం లభ్యమైంది. కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు దేవయ్య,భాగ్య వ్వ లు విలపించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**మహారాజు శ్రీసీనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానము, జగిత్యాల**

EP No. 3/2019
in O.S. No. 68/2018

వారి మధ్యన:

బండి మహాదేవ్... డిక్రీ హోల్డర్

మరియు పుప్పాల లత, భర్త: రాజలింగం, వయస్సు: 49 సం., వృత్తి: గృహిణి, నివాసం: ఇ. నెం. 6-4-107, పోచమ్మవాడ, జగిత్యాల పట్టణము/ మండలం/ జిల్లా.

**"భూమి అమ్మకము (వేలము) ప్రకటన..**

డిక్రీ హోల్డర్ బండి మహాదేవ్‌కు చెల్లించవలసిన డిగ్రీ రూపాయలు 9,43,018/- చెల్లించనందులకు శ్రీమతి పుప్పాల లత (జడ్జిమెంట్ డెటార్ నెం.1) పేరిట గల ఆస్తిని అమ్మకముకు/ వేలం వేయుటకు న్యాయస్థానము వారు తేది. 31-10-2025 నాడు ఉదయం 10:30 గంటలకు నిశ్చయించినారు. సదరు ఆస్తి వివరాలు: జగిత్యాల జిల్లా, సారంగాపూర్ మండల, కోనాపూర్ గ్రామ శివార్ నందు గల సర్వే నెం. 305 లోని 363 చదరపు గజముల స్థలము. ఆసక్తి కలవారు వేలం పాటలో పాల్గొనగలరు కావున తెలియజేయడమైనది.

**ఆస్తి షెడ్యూల్ వివరాలు**

**(జడ్జిమెంట్ డెటార్ నెం. I పేరిట గలది)**

జగిత్యాల జిల్లా, సారంగాపూర్ మండల, కోనాపూర్ గ్రామ శివార్ నందు గల సర్వే నెం. 305 లోని 363 చదరపు గజముల స్థలము.

హద్దులు: తూర్పు: మసర్తి రాజమల్లు స్థలం

పడమర: రోడ్డు

ఉత్తరం: వొడ్నాల రాజశేఖర్ స్థలం

దక్షి ణం: కాలువ

//కోర్టు వారి అనుమతితో//

తేది : 20-10-2025

సం/-

(సిహెచ్. రామకృష్ణరావు)

న్యాయవాది డిక్రీ హోల్డర్ తరపున, జగిత్యాల.

**సెల్ ఫోన్ 8499849984**

# పోలీస్ అమర వీరుడు ప్రమోద్ కు ప్రగాఢ సంతాపం

**కోరుట్ల, ప్రభాతవార్త :**

పోలీస్ అమర వీరుడు ప్రమోద్ కు భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కార్గిల్ చౌరస్తా వద్ద ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో శాంతి భద్రతల విషయంలో పోలీసుల ప్రాణాలకే రక్షణ కరువైన దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొనడం తీవ్ర విచారకరమన్నారు. ఇంతకు ముందు నేరచరిత్ర కలిగిన హంతకుల పట్ల ఉదాసీనత సమాజంలో శాంతిభద్రతలకు మరింత విఘాతం కలుగుతుందని, ప్రజల భద్రత అయోమయంలో పడుతుందనీ విధి నిర్వహణలో ఉన్న ఒక యువ కానిస్టేబుల్ ప్రమోద్ ను చంపడమే కాకుండా మరో ఎస్సై ను కూడా చంపేందుకు ప్రయత్నం చేసిన రియాజ్ ను కఠినంగా శిక్షించాలన్నారు. విధి నిర్వహణలో అత్యుత్తమ కర్తవ్యం నిర్వహిస్తున్న ఒక కానిస్టేబుల్ హత్యకు గురైతే స్పందించేందుకు అటు ఉద్యోగ సంఘాలు కానీ, మానవ హక్కులు కానీ స్పందించకపోవడం చాలా బాధాకరమని, చేతిలో మారణ ఆయుధాలు ధరించి తిరుగుతున్న వ్యక్తికి ఉగ్రవాదిని మించిన క్రూరమైన మనస్తత్వం ఉందనే విషయం ప్రతి ఒక్కరూ గ్రహించాలనీ, హంతకుడి కులము, మతము చూసి భయపడకుండా, జరిగిన దుర్మార్గాన్ని ముక్తకంఠంతో ఖండించాలనీ, జరిగిన దారుణానికి జవాబు చెప్పాలనీ బాధితులకు బాసటగా నిలవాలన్నారు. విధి నిర్వహణలో ఉన్న ప్రమోద్ ను అత్యంత క్రూరంగా చంపడం తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఒక నరహంతకుడి చేతిలో హత్యకు గురైన



ప్రమోద్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించి, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని, ఉగ్రవాద మనస్తత్వం కలిగిన నరహంతకుడు రియాజ్ ను ఎన్కౌంటర్ చేయడమే ప్రమోద్ కు అసలైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్, ఉపాధ్యక్షులు, ఉప్పులూటి రాఘవులు, ఒళ్ళోజి నగేశ్, మైదం సత్యనారాయణ, చిరుమల్ల ధనంజయ్, మాసం ప్రసాద్, సాడిగే మహేష్, నెమూరి విజయ్, రాధారపు సత్య నారాయణ, కచ్చు రమేష్, గడ్డం రాజ శేఖర్, చింతకింది గోపాల్, దమ్మ సంతోష్, గిన్నెల అశోక్, అక్మల్, గోనె రాజారాం, రాహుల్ గౌడ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు




## వంట గది నిర్మాణానికి భూమి పూజ

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం కిచెన్ షెడ్ నిర్మాణానికి ఆదివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అందులో భాగంగానే విద్యార్థులకు వంట చేయడానికి ఇబ్బందిగా ఉన్న విషయాన్ని గ్రామ నాయకులు తన దృష్టికి తీసుకురాగా తీసుకెళ్లగా తాను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించానన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, పైడిమడుగు గ్రామ శాఖ అధ్యక్షులు మర్రిపల్లి జనార్దన్, పోతుగంటి శంకర్, బొల్లె నర్సయ్య, ముక్కెర లింబాద్రి, పుల్లూరు వెంకటేష్ గౌడ్, పడాల లచ్చన్న కృష్ణారెడ్డి, మహిపాల్ రెడ్డి, ఆశిరెడ్డి రాజేష్, నెమిల్ల రామ్మోహన్, దుంపల అశోక్, దొమ్మటి నరేందర్, దొమ్మాటి తిరుపతి, పెద్ది సత్యం, కాశిరెడ్డి శేఖర్, అక్షయ్, సోహెల్ మోహన్ రెడ్డి, గౌతమ్, మ్యకల శ్రీనివాస్, కొంతం నవీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బీసీ బంద్ విజయవంతం హర్షం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి గవర్నర్కు బిల్లు పంపి జీవో నెంబర్ 9ను జారీ చేసింది. ఈ నిర్ణయం బీసీ సమాజానికి న్యాయం చేసిందని, అనివార్య కారణాలవల్ల బీసీ రిజర్వేషన్ బిల్లుతో ఎన్నికలు వాయిదా పడడం వల్ల యావత్ తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు తీవ్ర ఆందోళన చెందారని తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘం కార్యదర్శి పికారి గోపికృష్ణ స్పష్టం చేశారు. ఆదివారం కోరుట్లలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ కల్పించాలని ఇచ్చిన బంద్ పిలుపు విజయవంతం కావడం బీసీ బిల్లు ఆమోదం పొందేందుకు ఒక శుభసూచకమని, ఇది ఒక నాందిగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ బంద్కు సహకరించిన అఖిలపక్ష నాయకులకు, బీసీ నాయకులకు, అలాగే ప్రజలకు తమ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తే అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి జరుగుతుందని, తద్వారా రాష్ట్రం ఆర్థికంగా మరింత బలోపేతమై ధనిక రాష్ట్రంగా మారుతుందని ఆయన వివరించారు. బీసీలకు రిజర్వేషన్ కల్పించి బీసీలకు తక్షణమే న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## అరుణాచల గిరి ప్రదక్షిణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు

**కోరుట్ల, ప్రభాతవార్త :**




కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని తమిళనాడులో నవంబర్ 5 వ తేదీన అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తుల కొరకు కోరుట్ల డిపో నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేశామని కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ తెలిపారు...ఈ సూపర్ లగ్జరీ బస్సు నవంబర్ 3న సాయంత్రం 4.00 గంటలకు కోరుట్ల నుండి బయలుదేరి కరీంనగర్, హైదరా బాద్ మీదుగా వెళ్ళి 4న కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనం చేసుకొని, 5న ఉదయం అరుణాచలం చేరుకొని అరుణాచలంలో గిరిప్రదక్షిణ చేసి దర్శనం అనంతరం అదే రోజు రాత్రి బయలుదేరి 6న మహానంది, గద్వాల జోగులాంబ అమ్మవారిని దర్శనం చేసుకొని సాయంత్రం వరకు కోరుట్ల కి తిరిగి వచ్చున్నారు...ఈ గిరి ప్రదక్షి ణ టూర్ ప్యాకేజీ పెద్దలకు ఒక్కొక్కరికి రూ. 5వేల 5వందలు, పిల్లలకు రూ.4వేల 180గా సంస్థ నిర్ణయించిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ**

***భువనగిరి రూరల్ అక్టోబర్ 19 ప్రభాతవార్త***

వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో 24న నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీకి రైతు కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొనాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాలిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు ఏండ్లు గడుస్తున్నా అమలు చేయడం లేదని, జిల్లాలో ఆరు మండలాల్లో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం తొలగిస్తామని చెప్పి నేటికీ తొలగించలేదని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా భూ సమస్యలు ప్రధానంగా ఉన్నాయని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోతున్న రైతాంగంతో పాటు భూమి మీద ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీలకు నష్టపరిహారం ఇవ్వాలని ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడం లేదని అన్నారు. పై సమస్యలపై చర్చించి ఉద్యమ పోరాట కర్తవ్యాలను రూపొందిస్తామని ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు హాజరవుతున్న సందర్భంగా రైతాంగ సమస్యలపై ఉద్యమ కార్యాచరణ ప్రకటించాలని అన్నారు.

## ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

***భువనగిరి రూరల్ అక్టోబర్ 19 ప్రభాతవార్త***



:రాష్ట్రీయ స్వయం సేవ సంగ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం భువనగిరి మండలం అనంతారం గ్రామంలో స్వయం సేవకులు ఘనవేష్ ధరించి గ్రామ వీధులలో పద సంచలన్ కార్యక్రమం నిర్వహించారు. దారిలో ధర్మ ధ్వజానికి స్వాగతం పలుకుతూ గ్రామ మహిళలు యువకులు పువ్వులు వేస్తూ స్వాగతించారు.

## ఒడిబియ్యం ప్రసాద వితరణ

***చౌటుప్పల్ అక్టోబర్ 19 ప్రభాతవా***

చౌటుప్పల్ లోని శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థానం శ్రీ దుర్గా ఉత్సవ కమిటీ 36వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా పోసిన అమ్మవారి ఒడిబియ్యం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. వేడుకల్లో దుర్గా ఉత్సవ కమిటీ అధ్యక్షులు గోశిక వినయ్ కుమార్, దేవస్థాన కమిటీ అధ్యక్షులు గోశిక నరసింహ, ధర్మకర్తలు బడుగు లక్ష్మయ్య, బడుగు శ్రీరాములు, చిక్క నరసింహ, వనం ధనంజయ, గుర్రం వెంకటేశం, గుర్రం నరసింహ, నోముల రఘునాథ్ , బడుగు జయప్రకాష్, గోశిక బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో మృతి చెందిన మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**కోరుట్ల, ప్రభాతవార్త :**



ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన మెకానిక్ సిరికొండ బాలరాజు కుటుంబానికి కోరుట్ల మెకానిక్ సంఘం, తెలంగాణ టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ పక్షాన రూ. 70వేల ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ టూ వీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు తోడేటి బాబు మాట్లాడుతూ మెకానిక్ ల కష్టాలు నిరంతరం ఆయిల్ గ్రీస్ పెట్రోల్ పొగ వలన అనారోగ్యం పాలై అనేక మంది మెకానిక్ లు అర్ధాంతరంగా చనిపోతున్నారని వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.తమ వెల్ఫేర్ సొసైటీ నుండి ఎంత చేసిన తక్కువే అని అందరం కలిసి బాలరాజు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మెకానిక్ లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి తమ సమస్యలు పరిష్కరించాలని, చనిపోయిన మెకానిక్ కుటుంబానికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం, పిల్లల చదువులు లకు ప్రభుత్వం తోడ్పాటు అందించాలని బాబు కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, మెకానిక్స్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాసం రాంప్రసాద్, కోరుట్ల గౌరవ అధ్యక్షుడు అడేపు శంకర్,పొలాస నరేష్, రాష్ట్ర కార్యదర్శి ఎం డి ముజమ్మిల్, సాబిర్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కటుకం గోవర్ధన్, అల్లే రమేష్, వడ్లకొండ రమేష్, మండలోజి అంజయ్య, ఆర్మూర్ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన కేపీఎల్-2 క్రికెట్ ప్రీమియర్ లీగ్

## -విన్నర్స్ గా గోల్కొండ రాజు టీమ్
## -రన్నర్సగా అనిల్ రెడ్డి టీమ్

కొడిమ్యాల, ప్రభాతవార్త:







జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో 21092025 తేదీ నుండి 01102025 తేదీ వరకు కీర్తి శేషులు మేన్నేని ప్రేమలత, మురళీధర్ రావు స్మారకార్థం నిర్వహించిన కేపీఎల్-2 ( కొడిమ్యాల ప్రీమియర్ లీగ్ 2) క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఈ లీగ్‌లో మొత్తం 10 ఫ్రాంచైజీ జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ పోరులో ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో రాయల్ సూపర్ కింగ్స్ గోల్కొండ రాజు టీం 22,222 రూపాయలతో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. రెండవ స్థానాన్ని పిడుగు అనిల్ రెడ్డి టీం 11,111 రూపాయల నగదు బహుమతితో గెలుచుకోగా, మూడవ స్థానం బిఆర్ఎస్ కెసిఆర్ గడ్డం లక్ష్మారెడ్డి టీం 5,555 రూపాయలు, నాల్గవ స్థానం ఛత్రపతి శివాజీ వారియర్స్ బండారి సురేష్ టీం 3,333 రూపాయల బహుమతులు అందుకున్నారు. ఈ స్పాన్సర్‌లుగా వ్యవహరించిన సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు మొత్తం 50 వేల రూపాయల నగదు బహుమతులు, కప్పులుచొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా శారీరక, మానసిక అభివృద్ధి సాధించి మంచి భవిష్యత్తు దిశగా అడుగులు వేయవచ్చని అన్నారు. ఈ టోర్నమెంట్ నిర్వహణలో క్రికెట్ క్లబ్ కొడిమ్యాల సభ్యులు మోహనచారి, లక్ష్మణ్, సురేందర్ రెడ్డి, డేవిడ్ సన్, రాకేష్, మహేష్, నాగార్జున, శేఖర్ తదితరులు ప్రధాన పాత్ర పోషించారు. క్రీడాస్ఫూర్తి, జట్టు స్ఫూర్తి మరియు ఉత్సాహంతో నిండిన ఈ కేపీఎల్-2 లీగ్ కొడిమ్యాల యువతకు క్రీడా ప్రేరణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మల్యాల సిఐ నీలం రవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్, మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, మాజీ కేడిసిసిబి డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి తదితర నాయకులు, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# నేత్రదానం అనేది గొప్ప సేవకు నిదర్శనం

## -తుంగలా మహేష్ చూపు సజీవం

రామగిరి ప్రభాతవార్త:





మండలంలోని కల్వచర్ల గ్రామంలో అనారోగ్యంతో తుంగలా మహేష్ ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబ సబ్యులకు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, సదాశయ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కల్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు మృతుడి భార్య రమాదేవి, తల్లిదండ్రులు బక్కమ్మ, సమ్మయ్య ,తమ్ముడు సుధాకర్ పుట్టెడు దుఃఖంలో కూడా గొప్ప నిర్ణయం తీసుకొని నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. ఇట్టి విషయాన్ని వెంకటరమణ రెడ్డి కి తెలుపగా వెంటనే సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి, వాసు లను సంప్రదించిసమాచారాన్ని తెలిపిన వెంటనే ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి చెందిన టెక్నీషియన్ ప్రదీప్ ను పంపించి సురక్షి తంగా నేత్రాలను సేకరించారు. ఈ నేత్రదానం ద్వారా ఇద్దరు దృష్టి కోల్పోయినవారికి చూపు ఇవ్వగలిగే గొప్ప అవకాశం కలిగిందన్నారు. మేకల మారుతి మాట్లాడుతూనేత్రదానం అనేది ఒక అద్భుతమైన మానవతా సేవ అని మనం ఈ జీవితం ముగిసిన తర్వాత కూడా మన నేత్రాలను దానం చేయడం ద్వారా చూపు కోల్పోయిన వారికి వెలుగునివ్వడం సాధ్యమ వుతుంది అన్నారు.ఇది ఒక వ్యక్తి జీవితంలో చెయ్యగలిగే అత్యంత పెద్ద త్యాగమని తెలిపారు.చాలా మంది నేత్రదానం గురించి తెలియకపోవడం లేదా భయపడటం వల్ల ఈ సేవ తగ్గిపోతోంది కానీ నేత్రదానం ద్వారా మరొకరికి కొత్త జీవితం, కొత్త ఆశను కల్పించవచ్చునీ కాబట్టి ప్రతి ఒక్కరూ తమ చిత్తశుద్ధితో,మానవత్వంతో ఆలోచించి నేత్రదాతలుగా ముందుకు రావాలని సూచించారు.మనం ఇచ్చే ఈ నేత్ర దానం ద్వారా ఎవరో ఒకరికి జీవితాంతం చూపు పొందుతారనీ ఇది కేవలం మానవ జన్మకే సాధ్య మన్నారు.ఈ మానవీయ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ, సదాశయ ఫౌండేషన్,తుంగలా మహేష్ కుటుంబ సభ్యులకు సదాశియ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్,ప్రజలు, బంధువులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ డైరెక్టర్ కాటం సత్యం,ఆకుల నారాయణ, సంపత్ రెడ్డి, పట్టెం రాజమొగిలి, బంగారి భూమయ్య, బెల్లాల వంశీ, పరుశరాములు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

ఏన్కూరు,అక్టోబరు19,ప్రభాత వార్త :

సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయ ప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సు రేష్ పిలుపు నిచ్చారు.మండల కేంద్రమైన ఏనుకూరులో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మండల కార్యవర్గ సమావేశం స్థానిక గోరంట్ల సత్యం ఇంటివద్ద జిల్లా సమితి స భ్యులు అమరనేని వీరభద్రం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భ ముగా దండి సురేష్ మాట్లాడుతూ..భారత కమ్యూనిస్ట్ పార్టీ దేశంలో ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా డిసెంబర్ 26 న ఖమ్మం లో లక్షలాది మంది తో బహిరంగ సభ జరుగుతుందని..దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలతో పా టు అంతర్జాతీయంగా 30 దేశాల కమ్యూనిస్టు పార్టీ నాయకులు పాల్గొంటున్నారని దానికి ఏన్కూరు నుండి భారీ ఎత్తుగా కదిలి రావాలని ఆయన కార్యకర్తలకు..అభి మానుల కు పిలుపు నిచ్చారు.దేశంలో ఏ పార్టీకి లేని ఘనమైనా చరిత్ర సీపీఐకి మా త్రమే ఉందని..దాని వారసులుగా ప్రజల పక్షాన ప్రజా పోరాటాలను నిర్వహించాలనీ ఆయన అన్నారు.దేశంలో అధికారంలో మత తత్వ శక్తులు ప్రజల మధ్య విద్వేషా లు రెచ్చగొట్టి ప్రజలను విచ్ఛిన్నం చేసి రాజకీయంగా వాడుకుంటూ పెద ప్రజలకు సంక్షేమ పథకాలను దూరం చేస్తుందన్నారు.ప్రజాసంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేస్తు లక్షలాది మంది ఉద్యోగులను తీసివేస్తున్నారా న్నారు.కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలగా ప్రజల మధ్య.. ప్రజల కోస ము ప్రజలతో సం ఘటిత పోరాటాలను నిర్వహించాలన్నారుఈ సమావేశంలో ని యోజక వర్గ కార్య దర్శి యర్రాబాబు,మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కు మార్,జిల్లా సమితి సభ్యులు తెప్పల సత్యం,మండల కార్యవర్గ సభ్యులు మడినేని వెంకన్న,పొన్నం రాంబాబు,తాళ్లూరి రమణ,మల్లెంపాటి కోటేశ్వర రావు,యల్లయ్య, మంకెన కృష్ణ,రమేష్,బసవయ్య,సంపత్ ు పాల్గొన్నారు.

# నూతన అంబులెన్స్ సర్వీస్‌ను ప్రారంభించిన ఎస్సై

వైరా అక్టోబర్ 19 (ప్రభాత వార్త)

ఆదివారం వైరా పట్టణంలో సహాయ హస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫ్రీ అంబులెన్స్ సర్వీస్ను వైరా ఎస్సై పుష్పాల రామారావు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యము వైరా మండల ప్రజలకు అత్యవసరం అంబులెన్స్ సౌకర్యం సహాయ హస్తం ఫౌండేషన్ ద్వారా ఫ్రీ సర్వీస్ 24 గంటలు అందుబాటులో ఉంటుంది.

# పేద ఇంటికి ఆర్థిక సాయం

తుంగతుర్తి . అక్టోబర్ 19. ప్రభాతవార్త:

తమతో చిన్ననాటి నుండి చదువుకున్న మిత్రుడు నూతనంగా నిర్మించుకుంటున్న ఇంటికి ఆర్థిక సహాయం చేసి స్నేహబంధం యొక్క ప్రాముఖ్యతను మరియు కష్టకాలంలో ఒకరికొకరు తోడుగా ఉండటాన్ని తెలియజెప్పారు.మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన నిరుపేద షేక్ పాషా కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా తమవంతుగా 200809 పదవ తరగతి స్నేహితులు ఆదివారం రూ.15000 రూపాయలను ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసి తమ మిత్రుడికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే బంధం స్నేహ బంధం అన్నారు. తమతో చదువుకున్న వ్యక్తి నిరుపేదరికంలో ఉంటూ ఉండడానికి ఇల్లు లేకపోవడంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా తమ వంతుగా ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. సహాయం అందజేసిన వారిలో మిరియాల యాకేష్, గిలకత్తుల మహేష్, పసుపులేటి వెంకన్న, చిటుపాక శ్రీను, సందీప్, మహేష్ తదితరులు ఉన్నారు.

# ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

కొణిజర్ల అక్టోబర్ 19 ప్రభాతవార్త:

ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ,కోరారు. ఆదివారం తనికెళ్ళ గ్రామంలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రమణ మాట్లాడుతూ ఐద్వా 14 వ జాతీయ మహాసభలు 2026 జనవరి 25 వ తేదీ నుంచి 28 తేదీ వరకు జరుగుతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా జరుగుతున్న ఐద్వా జాతీయ మహాసభలకు రాష్ట్ర రాజధాని హైదరా బాద్ వేదిక కానుందని తెలిపారు. దేశ నలుమూలల నుండి ఐద్వా జాతీయ మహాసభ లకు 1000 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని, ఐద్వా ఆలిండియా ఫ్యాట్రన్ బృందా కారత్ తోపాటు అధ్యక్ష, కార్యదర్శులు శ్రీమతి టీచర్, మరియం దావలే, కోశాధికారి ఎస్ పుణ్యవతి ఉపాధ్యక్షురాలు సుధాసుందర రామన్ హాజరవుతున్నారని తెలిపారు.శ్రేయోభిలాషులు పెద్దలు, ప్రజలందరూ ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు అందించాలని ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, వైరా డివిజన్ నాయకురాల్లు తాత పద్మ, తాళ్ళపల్లి విజయ, పెద్దమల్ల పద్మతిలకం,సైదాబి పాల్గొన్నారు.

# ఐఐటి విద్యార్థినికి లక్ష 12 వేల500 రూపాయల ఆర్థిక సహాయం

కారేపల్లి అక్టోబర్ 19 ప్రభాతవార్త

నిరుపేద ఆదివాసి విద్యార్థిని చీమల దేవకి నందన్ కి గుజరాత్ లో ఐఐటి సీటు వచ్చిన క్రమంలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా గోండ్వానా ఫౌండేషన్, ఆదివాసి విద్యా సహాయ కేంద్రం ద్వారా సేకరించిన లక్ష ఒక్క వెయ్యి 116 ,ఆదివాసి ఉద్యోగుల సంక్షేమ పరిషత్ 12500 రూపాయలను ఆదివారం తుడుం దెబ్బ నేతలు అందజేశారు.భద్రాద్రి జిల్లా ఇల్లందు మండలం ఒడ్డుగూడెం గ్రామంలోని నిరుపేద ఆదివాసి చీమల సైదులు కుమార్తె దేవకి నందన ఐఐటి లో సీటు సాధించారు. వారి కుటుంబ పరిస్థితులను అర్థం చేసుకున్న స్థానిక తుడుం దెబ్బ నేతలు, గోండ్వానా ఫౌండేషన్, ఆదివాసి విద్యా సహాయ కేంద్రం ద్వారా సేకరించిన ఒక లక్ష ఒక వెయ్యి 116 రూపాయలుఆదివాసి ఉద్యోగుల సంక్షేమ పరిషత్ (2013 పోలీస్ శాఖ) సేకరించిన 12,500 విద్యార్థిని దేవకీ నందన్ కు అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగానేతలు మాట్లా డుతూ ఐటీడీఏ పీవోలు నిరుపేద ఆదివాసి కుటుంబాల నుండి ఉన్నత చదువులు చదివే ఆదివాసి విద్యార్థులకు, సంస్థ ద్వారా ప్రత్యేక బడ్జెట్ కేటాయించి అడ్మిషన్ పొందిన వెంటనే ఫీజులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తమకు ఆర్థిక సహాయం అందజేసిన ఆదివాసిగౌరవ ఆర్థిక దాతలుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈకార్యక్రమంలోతుడుందెబ్బనేతలు,ముక్తిరాజకోడంవెంకటేశ్వ ర్లపోదేం రామ్మూర్తి రాష్ట్ర కార్యదర్శులు,భద్రాద్రి జిల్లా తుడుందెబ్బ కార్యదర్శి, మోకాళ్ళ సతీష్ కుమార్ సింగరేణి మండల అధ్యక్షులపులసంభద్రం తుడుం దెబ్బ గేయ రచయిత జబ్బా రామమూర్తి ఆదివాసి సంఘం ఉద్యోగ సంఘం నాయకులు పూనం సారయ్య , ఎట్టి పూర్ణచందర్ రావు గ్రామ పెద్దలు ఈసంఈరన్నకుంజ రామనాథం, బొర్ర వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులు ఉన్నత చదువుల్లో రాణించాలి

**సర్పంచ్, కౌన్సిలర్ నుండి ఎంపీ వరకు పోటీలో ఉండాలి**

**ముదిరాజ్ ల నియోజకవర్గ కార్యవర్గం ప్రమాణస్వీకార మహోత్సవం**



**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :** కోరుట్ల నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ నూతన కార్యవర్గం మెట్పల్లి పట్టణంలోని ఆదివారం ఆర్ బి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ప్రమాణ స్వీకార మహోత్సవానికి జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ నేతృత్వంలో ఏర్పాటు చేశారు. కోరుట్ల నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఆనంద్ బాబు నియోజకవర్గ న్యాయ సలహాదారు గౌరవాధ్యక్షులు సీనియర్ న్యాయవాది వెలుముల రాంబాబు నిర్వహణలో కోరుట్ల ముదిరాజ్ మహాసభ నూతన అధ్యక్షులు చొప్పరి అంజయ్య అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కోరుట్ల ముదిరాజ్ మహాసభ నియోజకవర్గస్థాయి ముదిరాజ్ నాయకులకు ఏర్పడిన తర్వాత మొట్ట మొదటి సమావేశంలో నూతనంగా ఏర్పడ్డ కమిటీ సభ్యులందరికీ డాక్టర్ సత్యనారాయణ నేతృత్వంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ నాయకులు మాట్లాడుతూ ముదిరాజులందరూ ఉన్నత స్థాయి ఉద్యోగం సాధించేందుకు కష్టపడి చదువుకోవాలని సూచించారు. ఎవరైనా ఆర్థిక ఇబ్బందులతో చదువుకో లేని పరిస్థితి ఉన్నవారు ముదిరాజులు సహాయం చేయాలని సూచిం చారు. ముదిరాజ్ జనాభా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నప్పటికీ వెనకబాటు తనం ప్రశ్నించే తత్వం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులుగా ఉన్న ముదిరాజ్ నాయకులు మన కులవృత్తి అయిన పూలు పండ్లు వ్యాపారంలో కొనసాగడానికి మొహమాట పడకుండా మన కులవృత్తి మనమే చేసుకోవాలనుకుని దృఢవిశ్వాసంతో నమ్ముకుని పూలు, పండ్ల వ్యాపారాలు కొనసాగించుకోవాలని సూచించారు. ముదిరాజ్ యువత చదువుతోపాటు రాష్ట్రంలో రాబోయే ఎలక్షన్లలో ప్రతి గ్రామము, పట్టణం, మండలం నుండి సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి, కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్,ఎమ్మెల్యే, ఎంపీ వరకు అన్ని పదవుల్లో పోటీ చేసి మన ముదిరాజులు సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోప్రధాన కార్యదర్శులు ఉరుమడ్ల శ్రీనివాస్, తోకల సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ జంగిటి శ్రీధర్, ఉపాధ్యక్షులు తుపాకుల భజన, జక్కం బాపు, చిట్యాల లక్ష్మణ్,చేగుంట శ్రీనివాస్,కార్యదర్శులు యామ గణేష్, మారంపల్లి శంకర్,పిట్టల రాజం ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు

## ఉన్నత పాఠశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి.

**మంత్రి లక్ష్మన్ కుమార్ ను కోరిన**

**కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం.**



**మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :** పట్టణంలోని 50 సంవత్సరాల క్రితం నిర్మించిన ఉన్నత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో అట్టి భవనాన్ని కూల్చి వేయడంతో నూతన ఉన్నత పాఠశాల భవనానికి నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశానుసారంతో జట్టి లింగం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి నిధుల మంజూరు చేయాలని శనివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామానుజన్, మధుకర్ మరియు ఉపాధ్యాయ బృందంతో శనివారం ధర్మపురిలోని తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నివాసంలో మంత్రి కలిసి నిర్మాణం నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరగా మంత్రి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ ఈనెల 22 న జరిగే మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని భవన నిర్మాణానికి ఎన్ని నిధులు అవసరం ఉన్న వెనుకడుగు వేయకుండా తక్షణమే నిధులు మంజూరు చేయించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అడిగిన వెంటనే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన లక్ష్మణ్ కుమార్ కు పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం ప్రధాన ఉపాధ్యాయులు రామానుజన్ మంత్రి లక్ష్మణ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య సంఘము ఆద్వర్యంలో ధన త్రయోదశి వేడుకలు



**మెట్పల్లి కల్చరల్ ప్రభాతవార్త** ధన త్రయోదశి సందర్భంగా వాసవి మాత దేవాలయంలో ఆర్యవైశ్య సంఘము అధ్యక్షులు రాంబాబు ఆద్వర్యం లో ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా లక్ష్మీదేవికి పూజ కార్యక్రమలుపురోహితులు భాస్కర శర్మ బాలకృష్ణ శర్మ ఆద్వర్యం లో పూజ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు మైలారపు లింభద్రి లక్ష్మి దంపతులు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజల నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపార అభివృద్ధి కొరకు అమ్మవారి మరియు బంగారు లక్ష్మి విగ్రహానికి పంచామృతాభిషేకం అనంతరం సువర్ణ పుష్పార్చన మరియు నూతన ఖాతా పుస్తకాలను భక్తులకు అందజేసి వారిచే ఈరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు ఆశీర్వాదం చేసారు ఈ కార్యక్రమంలో కోశాధికారి లక్ష్మీనారాయణ వాసవి దేవాలయం అధ్యక్షులు చాడ సురేష్ వాసవి గార్డెన్ అధ్యక్షుడు కోట కిరణ్ కుమార్ మహిళా సంఘం అధ్యక్షురాలు పుల్లూరి మధుమిత మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరు నవీన్ సాంస్కృతిక కమిటీ చింత లవకుమార్చిటిమెల్ని శ్రీనివాస్ అక్కిన పెల్లి సందీప్ ఎలగందుల సంతోష్ బండారి గోపి జొన్న శ్రీనివాస్ పుల్లూరి శ్రీనివాస్ గుండా నరహరి బండారి శివ బండారి రాజు అమర్నాథ్ కట్కం నరేష్ ఆమేటి సందీప్ ఫాంపట్టి అరుణ్ బండారి హరి భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హైమాస్ లైట్స్ ప్రారంభం

**ఎంపీ అరవింద్ కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు.**



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు అర్వింద్ ధర్మపురి ఎంపీలాడ్స్ నిధుల నుండి మంజూరు అయిన హైమాస్ లైట్స్ ను జిల్లా బిజెపి అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు మండలంలోని చింతలపేట చౌరస్తాలో,వేంపేట పెద్దమ్మ చౌరస్తాలో ఆదివారం కొబ్బరికాయ కొట్టి,స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా హైమాస్ లైట్ల ఏర్పాటు కు నిధుల మంజూరు చేసిన ఎంపీ అరవింద్ కు ఇరు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కొమ్ముల రాజ్ పాల్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్ రెడ్డి,దొనికెల నవీన్,మండల ఉపాధ్యక్షులు నలిమెల నర్సింహారెడ్డి,మహేష్ యాదవ్,మెట్పల్లి మండల ప్రధాన కార్యదర్శి జంగిటి శ్రీధర్,కిసాన్ మోర్చ నాయకులు మారు జనార్దన్ రెడ్డి, సీనియర్ నాయకులు గాజంగి రామస్వామి,తులసి శ్రీనివాస్,పెద్ది శ్రీనివాస్,గంట రాజేశ్వర్, చిలివేరి మల్లేష్ యాదవ్ మారిశెట్టి హరీష్ అలిశెట్టి రమేష్ యాదవ్ మరిపెల్లి శంకర్,పల్లికొండ గంగ నర్సయ్య, పెంటపర్తి సంజీవ్,గడ్డం సాయి రెడ్డి,దొంగిసారం లచ్చయ్య,రమేష్ యాదవ్,మరిపెల్లి సాయన్న,మరి పెల్లి లక్ష్మీరాజం,పందిరి గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## జ్యోతిష్య సదస్సులో పాల్గొన్న మెట్‌పల్లి వాసి

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :**




తెలంగాణ రాష్ట్ర జ్యోతిష్య మహాసభ ఐదవ సదస్సు మహాసభలను హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలోని సురాభారతి హాల్ లో వ్యవస్థాపకులు ప్రముఖ జ్యోతిష్యులు వి.వి రవి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా చిర్రావూరి శివరామకృష్ణ పాల్గొన్నారు. ఇట్టి సదస్సు కు తెలంగాణలోని పలు జిల్లాల నుండి జ్యోతిష్యులు హాజరయ్యారు. మెట్ పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ జ్యోతిష్యులు ఆచార్య మ్యాడారపు మారుతి జ్యోతిష్యం మహాసభలో పాల్గొన్నట్లు ఖి ప్రభాతవార్త ఖి తో తెలిపారు. ఈ మహాసభలో వివాహానికి సంబంధించిన పలు విషయాలు ప్రస్తావించినట్లు ఆయన పేర్కొన్నారు.

## కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన జువ్వాడి

**వడ్డీ వ్యాపారి వేధింపులకు మాజీ ఉపసర్పంచ్ భర్త జనార్ధన్ ఆత్మహత్యాయత్నం.**

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మండలంలోని యామాపూర్ మాజీ



ఉప సర్పంచ్ భర్త ఏలేటి జనార్దన్ వడ్డీ వ్యాపారి వేధింపులకు ఆత్మహత్యకు పాల్పడగా..పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జనార్ధన్ ను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆదివారం పరామర్శించారు.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇబ్రహీంపట్నం మండలంలోని యామాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఎలేటి సుజాత భర్త ఎలేటి జనార్దన్ గత నాలుగు సంవత్సరాల క్రితం మెట్ పల్లి కి చెందిన ఓ వడ్డి వ్యాపారి వద్ద అప్పు తీసుకోగా..సంవత్సరం గడిచిన తర్వాత వడ్డీకి వడ్డీ వేసి తన భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని బెదిరించడంతో యామాపూర్ గ్రామ శివారులోని 82 గుంటల భుమి సుమారు రుపాయలు 60 లక్షల విలువగల భూమిని సెల్ డీడ్ చేయగా.. అప్పుడు 11 లక్షల అప్పు ఇచ్చినట్లు లెక్క చెప్పాడన్నారు. జనార్ధన్ ఎప్పటికప్పుడు నెలనెలా వడ్డీ ఇచ్చే క్రమంలో ఎనాడు ఆగలేదు. తన భూమి తనకు రిజిస్ట్రేషన్ చేస్తే డబ్బులు ఇచ్చేస్తానని చెప్పిన సదరు వ్యక్తి పది రూపాయల వడ్డీ చొప్పున లెక్క చేసి రూపాయలు 25 లక్షలు డిమాండ్ చేయటం ప్రారంభించాడు.లేదంటే మీగ్రామనికి వచ్చి గొడవ చేస్తాననడంతో.. బాధితుడు జనార్ధన్ నిద్ర మాత్రలు మింగి శనివారం రాత్రి ఆత్మహత్య ప్రయత్నం చేసాడు.ఈసందర్భంగా జువ్వాడి నర్సింగరావు జనార్ధన్ కు ధైర్యం చెప్పారు.వడ్డీ వ్యాపారుల ఉచ్చులోపడ్డ జనార్ధన్ తో పాటుఇంకా ఎవరైన బాధితులు ఉంటే రక్షించాలని మెట్ పల్లి సిఐ అనిల్ ను నర్సింగరావు కోరారు.జువ్వాడి వెంట డాక్టర్ గడ్డం రమేష్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ అకుల లింగరెడ్డి,ఇబ్రహీంపట్నం మాజీ ఎంపిపి నెరెళ్ళ దేవేంధర్,కాంగ్రెస్ పార్టీ మెటుపల్లి మండల అధ్యక్షులు తిపిరెడ్డి అంజిరెడ్డి,గుడ శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# 42 శాతం రిజర్వేషన్ లకు మద్దతుగా బిజెపి ఎమ్మెల్యేలు అసెంబ్లీలో తమ ఆమోదం ప్రకటించారు

బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

*సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :*

బీసీల 42 శాతం రిజర్వేషన్ కు బిజెపి ఎమ్మెల్యేలు మద్దతుగా అసెంబ్లీలో తమ ఆమోదం ప్రకటించారని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి తెలిపారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ బిల్లు బిజెపి అడ్డుకుంటుంది అని సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస మాట్లాడడం సరికాదన్నారు. ఎంపీ బండి సంజయ్ 42 శాతం రిజర్వేషన్ లో కేవలం బీసీలు మాత్రమే ఉండాలని 10 శాతం ముస్లిం లను మా బి సి లలో చేర్చవద్దని అభిప్రాయాన్ని ఎప్పుడో తెలిపారు అన్నారు . కాంగ్రెస్ పార్టీ చెప్పున రిజర్వేషన్ ప్రకారం మంత్రివర్గంలో 8 మంది బిసి లు మంత్రులుగా ఉండాలి, ఎంత మంది ఉన్నారో తెలుపాలి అన్నారు . మిగిలిన మంత్రుల స్థానాల కోసం ఆది శ్రీనివాస్ సీఎం ఇంటి ముందు ధర్నా చేయగలరా అని ప్రశ్నించారు. బిసి విద్యార్థులకు రావాల్సిన 8000 కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను ఎందుకు విడుదల చేయడం లేదన్నారు . డిక్లరేషన్ల పేరుతో అమలుగాని హామీలు ఇచ్చి , భారతీయ జనతా పార్టీ పైన నిందలు వేస్తున్నారన్నారు. 60 ఏళ్ల దేశంలో , రాష్ట్రంలో పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏనాడు బీసీల రిజర్వేషన్ల గురించి పట్టించుకోలేదు,



బీసీలను మోసం చేస్తూనే ఉన్నారన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు కాదని తెలిసినా కూడా ప్రకటించారు . అమలు కానీ 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.ఈ బిల్లు చెల్లదని కోర్టు కొట్టేస్తే ఇప్పుడు మీరు చేస్తున్న ఉద్యమం ఎవరి పైననో సమాధానం చెప్పాలన్నారు . ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

*బీబీనగర్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:*



రైతులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి, చిన్న రావులపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధరను పొందేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని రైతులు తమ ధాన్యాన్ని విక్రయించాలని అన్నారు. ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధరతో పాటు సన్నధాన్యానికి రైతులు బోనస్ కూడా పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, నాయకులు గడ్డం బాల్ రెడ్డి, కొలను సత్యమని శ్రీనివాసరెడ్డి, గూడూరు మహిపాల్ రెడ్డి, గోరుకంటి బాలచందర్, దండెం ప్రభాకర్, పంజాల శ్రీనివాస్ గౌడ్, మంగ అశోక్, ఎండి. మోహిన్, సురకంటి ధనపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఎన్ ఎం సుజాత కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షలు ఇవ్వాలి

:కల్లూరి మల్లేశం సిఐటియు జిల్లా కార్యదర్శి

*రామన్నపేట, అక్టోబర్ 19 ప్రభాతవా*

విధులు నిర్వహిస్తూ రోడ్ ప్రమాదంలో మరణించిన ఏ. ఎన్ .ఎం సుజాత కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల రూపాయల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని సి.ఐ.టియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రోడ్డు ప్రమాదంలో మరణించిన సుజాత శవానికి రామన్నపేట ఏరియా ఆసుపత్రిలో పోస్ట్ మార్టం అనంతరం సుజాత శవంతో ఆదివారం సంఘం ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ట్రాఫిక్ జామ్ కావడం తో పోలీస్ లకు ,రాస్తారోకో చేస్తున్న సి.ఐ.టియు కార్యకర్తలకు, ఏ.ఎన్.ఎం లకు వాగ్వాదం జరిగింది. ప్రమాదంలో మరణించిన సుజాత కుటుంబాన్ని ఆదుకోవాలని ప్ల కార్డ్స్ పట్టుకొని ఏ ఎన్ ఎం లు నినాదాలు చేశారు .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్ప లత మాట్లాడుతూ ఈనెల 18న వర్కట్ పల్లి లో విధులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఆక్సిడెంట్ జరగడంతో ఏఎన్ఎం సుజాత మృతి చెందినా కనీసం నేటికి జిల్లా వైద్యాధికారి పరమర్శించకపోగా కుటుంబానికి ఏ విధమైన సహకారం కూడా ప్రభుత్వం నుండి ప్రకటించలేదని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.కరోనా సమయంలో ప్రతి వైద్య సిబ్బంది కి 50 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కేంద్ర ప్రభుత్వం



అందిస్తామని ప్రకటించిందని, కానీ నేటికి ఎక్కడ అమలుకు నోచుకోలేదని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.సుజాత ప్రమాదంలో మరణించడం వల్ల తన ఇద్దరు చిన్న పిల్లలు ,కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిందని అవేదన వ్యక్తం చేశారు.వైద్య సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరంపోలీస్ లు జోక్యం చేసుకొని జిల్లా వైద్యాధికారి తో ఫోన్ లో సంప్రదించగా. రెండు రోజులలో కలెక్టర్ కు రిపోర్ట్ చేస్తామని, బాధిత కుటుంబాన్ని ఆదుకునేలా ప్రయత్నం చేస్తామని ఫోన్ లో హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు..ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే సోములు, జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్,నాయకులు కందుల హన్మంతు,అప్పం సురేందర్, జనపాల రాములు, గాదె నరేందర్,మీనా, సుమతి,విజయ లక్ష్మి ౣ, రత్నభాయ్, నాగలక్ష్మి ౣ, సునంద తదితరులు పాల్గొన్నారు.




# దేవాలయ ఆవరణలో అన్న దాన కార్యక్రమం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



మండల కేంద్రములో ఉన్న రేణుక ఎల్లమ్మ గుడి ఆవరణలో ప్రతి పౌర్ణమి రోజున అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని గౌడ సంఘం అధ్యక్షుడు పేర్కొన్నారు.అన్నదాన కార్యక్రమానికి అయ్యే ఖర్చు సుదగోని వంశ కుటుంబ సభ్యులు భరిస్తున్నట్లు తెలిపారు.ఈ నిర్ణయాన్ని ఆదివారం గ్రామంలోని గౌడ సంఘ సభ్యుల సమక్షంలో జరిగిందన్నారు.కావున గ్రామస్తులందరూ అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుదగోని మల్లయ్య గౌడ్,సుదగోని పరశురాం గౌడ్,సుదగోని ఆంజనేయులు గౌడ్,సుదగోని హనుమాండ్లు,సుదగోని నాగేంద్ర గౌడ్,సుదగోని సత్యనారాయణ,సుదగోని రాంబాబు,సుదగోని సత్యనారాయణ,సుదగోని కమలాకర్ గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల బుద్ధి మార్చుకోవాలి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఫామ్ హౌస్ ను ముట్టడించిన కాంగ్రెస్ నాయకులకు ప్రజలే గుణపాఠం చెబుతారని మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు సలీం ఆదివారం పేర్కొన్నారు.మండల కేంద్ర ములో అయన మాట్లాడుతూ రసమయి అందుబాటులో లేని సమయములో దాడి చేయడం సిగ్గు చేటు అన్నారు.ప్రజల మధ్య ఉండి సేవ చేసే రసమయి పై అసత్య ఆరోపణలు చేయడం తగద న్నారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన హోంగార్డు ఉపేంద్ర చారి కి ఘనంగా నివాళులు



*రామన్నపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో విధి నిర్వహణలో భాగంగా వాహనాల తనికి చేస్తుండగా ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన హోంగార్డు కూరెళ్ల ఉపేంద్ర చారి కి సిపిఎం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం దివంగత హోంగార్డు ఉపేంద్ర చారి దశదినకర్మ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా నాయకులు మేక అశోక్ రెడ్డి శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి పాల్గొని బాధిత కుటుంబానికి సంతాపం తెలిపారు. వారి వెంట ఉపేంద్ర చారి తండ్రి శంకరాచారి, సోదరుడు సదానంద చారి, కూరెళ్ళ కుమార్, పున్న దత్తాత్రేయ, రాపోలు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**

సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 15 లక్షల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల రూరల్ అర్బన్ గ్రామాలకు చెందిన 62 మంది లబ్ధిదారులకు ఆదివారం రోజున జగిత్యాల మోతే రోడ్డులో గల పార్టీ కార్యాలయం లో జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తానని రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా విద్య వైద్యానికి మౌలిక వసతులు పల్లె దవాఖాన లు జగిత్యాల కు మంజూరు చేయటం జరిగిందని వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ కు ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారుజాబితాపూర్ గ్రామంలో అతిపెద్ద గోదాం నిర్మాణ పనులు జరుగుతున్నాయని దీనివల్ల స్థానిక కార్మికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేశామని దశల వారీగా లబ్ధిదారుల ఖాతాలో నిధులు జమ కావడం జరుగుతుందని అధికార పార్టీ తో ప్రతిపక్ష ప్రజా ప్రతినిధులు కలిసి పనిచేయటం కొత్త కాదని కొందరు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని వారి స్వలాభం కోసం చేరికలు తప్పుకాదా అని ప్రశ్నించారు అభివృద్ధి కోసమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం తో కలిసి పనిచేస్తున్నానని రేవంత్ రెడ్డి నాయకత్వంలో జగిత్యాలకు అత్యదిక నిధులు తీసుకురావడం జరిగింది అన్నారు సేవ కోసం రాజకీయాలలోకి వచ్చానని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి ఛైర్మెన్ లు కొలుగురి దామోదర్ రావు నాయకులు సురేందర్ రావు బాల ముకుందం నక్కల రవీందర్ రెడ్డి గడ్డం నారాయణ రెడ్డి ములసపు మహేష్ గంగాధర్ నరేష్ తిరుపతి సతీష్ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్



## ప్రధానోపాధ్యాయుల కృషితో మధ్యాహ్న భోజనంకు ప్రతిరోజు కూరగాయలు పంపిణి

**బీర్ పూర్ ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రం లోనీ పీఎం శ్రీ బీర్పూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ రాష్ట్రస్థాయి హరిత మిత్ర రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఆధ్వ ర్యంలో సేంద్రియ ఎరువుల ద్వారా ఏర్పా టుచేసిన కిచెన్ గార్డెన్ నుండి తాజా తాజా కూరగాయలు మధ్యా హ్న భోజనానికి అం దజేశారు.తాజా తాజా వంకాయలు, టమా టాలు, మిర్చి, మున గాకు, కొతిమిర,మధ్యాహ్న భోజనంకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వారానికి నాలుగు రోజులు కిచెన్ గార్డెన్ నుండి విద్యార్థులకు మధ్యాహ్న భోజనమునకు రుచి కరమైన ఆహారాన్ని ఇవ్వడం జరుగుతుం దన్నారు.. విద్యార్థులకు ఈవీఎస్ పరిసరాల విజ్ఞానంలో పాఠ్యాం శానికి సంబంధించిన ఆహారం, ఆరోగ్యం, వివిధ రకాల కూరగా యలు, పరిశుభ్రత, పర్యావరణం పట్ల బాధ్యత, విద్యార్థులకు ఒకవైపు రుచికరమైన పౌష్టికాహారాన్ని ఇవ్వడంతో పాటు పాఠ్యాంశాలకు సంబంధించిన విషయ పరిజ్ఞానం ను ప్రత్యక్షంగా పరిశీలించి ఆ విద్యార్థులకు నేర్పడం జరుగుతుందని, పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పైపు కంపోస్టు నుండి సేంద్రియ ఎరువులను ఉపయోగిస్తున్నారు అని కూడా ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి ,బోగ నాగరాణి, బి .లలిత, బి. మోనిక విద్యార్థులు పాల్గొన్నారు.

# వయోధికుల కమిషన్ ఏర్పాటు చేయాలి

## టాస్కా రాష్ట్ర అధ్యక్షులు నర్సింహా రావు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్టంలో వయోధికుల కోసం కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహా రావు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. శనివారం టాస్కా 10వ రాష్ట్ర సర్వ సభ్య ప్రతినిధుల మండలి సమావేశం హైదరాబాద్ మోలాలి జవహార్ నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశం లో పి. నర్సింహా రావు మాట్లాడుతూ వయోదికుల హెల్ప్ లైన్ ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. రాష్ట్ర కార్య నిర్వహక కమిటీ ఎన్నిక ఫలితాలు ప్రకటించి ఎన్నికయిన వారిని సన్మానించారు. జగిత్యాల జిల్లా నుంచి రాష్ట్ర కార్యదర్శి గా మాజీ మున్సిపల్ చైర్మన్ జీ. ఆర్. దేశాయ్, రాష్ట్ర ఉపాధ్య క్షులుగా పి. సి. హన్మంత్ రెడ్డి లు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో జిల్లా నుంచి టాస్కా జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరీశెట్టి విశ్వ నాతం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం. డీ. యాకూబ్,జగిత్యాల పట్టణ అధ్యక్షులు మానాల కిషన్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ధన్వంతరి దేవాలయములో త్రయోదశి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



భానువాసరే ఆశ్వీయుజ మాసం శుక్ల పక్షం త్రయోదశి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో సూర్య భగవానునికి ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహిచడం జరిగింది ఆనంతరం దేవాలయములో అఖండ నవ జ్యోతి కార్తిక దీపారాధన ప్రారభించడం జరిగినది. నిన్నటి నుండి మొదలు కొని తేదీ:18.11.2025 ధన్వంతరి జయంతి వరకు నెల రోజులు దీపం వెలుగుతు ఉంటుంది. తెలిపారుయిట్టి కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మేనేజంగ్ ట్రస్ట్ గట్టు రాజేందర్, భారతాల రాజసాగర్, గీత, వడ్ల గట్ట శంకర్, వడ్ల గట్ట గోపి, స్వాతి, పెద్ది శ్రీనివాస్, ఎలి మెల్లి సత్యనారాయణ, రాజేష్, సత్యనారయణ, హరిత, రాజేందర్, ప్రవీణ్, వనజ, ప్రవీణ్ అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా పాలనలో అభివృద్ధికి నోచుకొని దళిత వార్డులు

**– దావ వసంత సురేష్**

**రాయికల్ ప్రభాతవార్త:**



రాయికల్ పట్టణం లోని 3 వ వార్డులో నాయకులతో కలిసి ఆదివారం పర్యటించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి దాదాపు 22 నెలలు పూర్తయిన కూడా దళిత వార్డులో ఒక్క రూపాయి అభివృద్ధికి కూడా నోచుకోలేదని కెసిఆర్ గారి హయాంలో వచ్చిన నిధులతోనే ఇప్పటికే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు.ఇప్పటికైన అభివృద్ధి కోసం పార్టీ మారిన వారు ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం దళత వర్డ్ ను అభివృద్ధి చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ తరుపున కాంగ్రెస్ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాయికల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మరంపెల్లి రాణి రాయికల్ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్ నాయకులు మాజీ కౌన్సిలర్ లు మరంపెల్లి సాయి శ్రీరాముల సత్య నారాయణ నాయకులు వినోద్ రాంప్రసాద్ రవి తేజ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# బిసి సంక్షేమ సంఘం జిల్లా మహిళ కార్యనిర్వహాక అధ్యక్షురాలుగా అరవ లక్ష్మి

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



జగిత్యాల పట్టణం కి చెందిన మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మిని జాతీయ బిసి సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా మహిళ కార్యనిర్వహక అధ్యక్షురాలుగా నియమించినట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా వ్యవ హరించడంతో పాటు, కౌన్సిలర్గా, భాజపా ఫ్లోర్ నాయకురాలు, బిజెపి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి గా, బిజెపి మహిళ జగిత్యాల జిల్లా అధ్యక్షురాలిగా అందించినఖి సేవలను గుర్తించి ఈ హోదా కల్పించినట్లు చెప్పారు. మహిళల సమస్యల పరిష్కారానికి, బిసి సంక్షేమ బలోపేతానికి శాయశక్తులా కృషి చెయ్యాలని కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా మహిళ కన్వీనర్ దాసరి రజనీ మరియు తదితరులు అభినందించారు.

# భీమా చేసి..ధీమాగా ఉండండి

**-మానకొండూర్ సీఐ బొలిమల్ల సంజీవ్**

**-బాధిత కుటుంబానికి చెక్కు అందజేత**

మానకొండూర్: ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ జీవిత భీమా చేసుకుని ధీమాగా ఉండాలని మానకొండూర్ సీఐ బొలిమల్ల సంజీవ్ సూచించారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం గంగిపల్లి గ్రామంలో జమ్మికుంట శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ ద్వారా మంజూరు అయిన రూ.8,56,189 లక్షల విలువ గల చెక్కును ఆదివారం బాధిత కుటుంబానికి సీఐ సంజీవ్, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సీఐ సంజీవ్, జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ బాలసాని సతీష్ లు మాట్లాడుతూ.. కరీంనగర్ కు చెందిన బాలసాని రాము నగరంలోని లక్ష్మినగర్ లో అద్దె ఇంట్లో నివాసం ఉంటూ జమ్మికుంట శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సీనియర్ డిఓ కోడూరి వేణుగోపాల్ ద్వారా ఏఐపి పాలసీ 15 సంవత్సరాలకు తీసుకున్నారని తెలిపారు. ఒక్కో సంవత్సరానికి రూ.16,352 విలువ గల పాలసీని చేశారు. పాలసీ తీసుకున్నాక దురదృష్టవశాత్తు ఆరు నెలల్లో రాము మరణించడం జరిగిందన్నారు. నామిని అయిన రాము భార్య బాలసాని లతశ్రీకి రూ.4,78,189 బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా ప్రతి నెల నామిని లతశ్రీకి రూ.2,250 పెన్షన్ రూపంలో 168 నెలల పాటు అంటే 14 సంవత్సరాలు రూ.3,78,000 పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని వివరించారు. నామినికి వచ్చిన మొత్తం రూ.8,56,189 ఇవ్వడం జరుగుతుం దన్నారు. ప్రతి వ్యక్తి తన కుటుంబ ఆర్థిక స్థోమతకి తగినంత భీమా ఉండాలని, భీమా చేస్తే కుటుంబానికి ధీమా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గంగిపల్లి ప్రజాప్రతినిధులు మాషం సాగర్, రంగు భాస్కరా చారి, పంజాల శ్రీనివాస్ గౌడ్, వాల అంజుత్ రావు, తాళ్లపల్లి సంపత్ గౌడ్, రెడ్డి సంపత్ రెడ్డి, బొడ్డు రాకేష్ యాదవ్, రావుల శ్రీనివాస్ గౌడ్, ఉయ్యాల పర్శరాములు గౌడ్, జమ్మికుంట బ్రాంచ్ ఏబిడిఎం బొడ్డు అనిల్, డిఓలు కోడూరి వేణుగోపాల్, గట్టు శ్రీధర్, గాజుల తిరుపతి, సేల్స్ ఆఫీసర్స్ కీసరి సదానంద్, అరిగె సదానందం, గాలిపెల్లి అంజి, చిలువేరి కుమారస్వామి, బండి కుమార్, పుదరి మహేష్, రంగు సంపత్ గౌడ్, మోహన్ రెడ్డి, బోయిని వెంకటేష్ లు, బీఆర్ఎస్ నాయకులు ఇడుమాల సంపత్, మూల కరుణాకర్ గౌడ్, యాదవ సంఘం అధ్యక్షుడు జిల్లల్ల పర్శరాములు యాదవ్, కాంగ్రెస్ నాయకులు రావుల పెద్ద రవి, ముక్కెర సతీష్, గ్రామస్తులు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కస్టమర్స్ పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## డీఎస్పీ మహేశ్వరికి ఘనంగా సన్మానం

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూరు గ్రామానికి చెందిన డీఎస్పీ మోదంపల్లి మహేశ్వరిని ఆదివారం చందుర్తి సిఐ గాండ్ల వెంకటేశ్వర్లు, చందుర్తి ఎస్ఐ జిల్లాల రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తన స్వగ్రామమైన మానకొండూరు గ్రామానికి చెందిన మోదంపల్లి మహేశ్వరి ఉన్నత చదువులు చదివి ఇటీవల గ్రూప్ వన్ పరీక్ష ఫలితాలలో డీఎస్పీగా ఉద్యోగం సాధించడం గొప్ప విషయమని అభినందించారు. చదువుకున్న వ్యక్తిని సమాజం గొప్పగా గౌరవిస్తుందన్నారు. చదువుకు పేదరికం అడ్డు కాదని మహేశ్వరి నిరూపించిందన్నారు. డీఎస్పీ మహేశ్వర్ని మండల యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేరిపోతుల సునీల్, సాయి వినయ్, కొండ్ర వరప్రసాద్, కన్నం మనోజ్, కనుకుట్ల నరసయ్య, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

**-క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు**

**-సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ఖో ఖో క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని కరీంనగర్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి సీనియర్ మహిళలు పురుషుల ఖో ఖో జట్ల ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన సుడా చైర్మన్ క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. గతంలో జిల్లా క్రీడాకారులు విశేష ప్రతిభ చాటి జిల్లా క్రీడ పతాకాన్ని అంతర్జాతీయ స్థాయిలో రెపరెపలాడించారని ముమ్మందు మరింత మంది అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని అన్నారు. నిత్య శిక్షణతోనే క్రీడల్లో రాణించేందుకు అవకాశాలు ఉంటాయని అన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయి క్రీడల్లో విజేతలుగా నిలిచేందుకు కృషి చేయాలన్నారు. ఖో ఖో క్రీడలో కరీంనగర్ కు



మంచి పేరు ఉందని గుర్తు చేశారు. ఈ పోటీల్లో కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల నుంచి 225 మంది క్రీడాకారులు హాజరయ్యారు. వీరికి ఖో ఖో క్రీడను నిర్వహించి రాష్ట్రస్థాయిలో పాల్గొనే శిక్షణ శిబిరానికి 20 మంది మహిళలను, 20 మంది పురుషులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ప్రధాన కార్యదర్శి భాషా బోయిన వేణుగోపాల్, జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై మహేందర్ రావు, సంఘ ఉపాధ్యక్షుడు కరీంనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, కోశాధికారి చిట్టి తిరుపతిరెడ్డి, జగిత్యాల జిల్లా సంఘ ప్రతినిధి డాక్టర్ ఏ రవీందర్, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఆదివారం అంబేద్కర్ నామ స్మరణ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మాజీ వైస్ ఎంపీపీ ఆవుల స్నత్య ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం అంబేద్కర్ నామస్మరణం కార్యక్రమం గొల్లపల్లి మండల కేంద్రంలో గత ఆదివారం ప్రారంభించారు. ప్రతి ఆదివారం అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నేమరుగోమ్ముల ధర్మారావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మారావు మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అన్ని వర్గాల వారికీ సమాన హక్కులు కలిపించారు. మహిళల హక్కుల కోసం తన న్యాయ శాఖ మంత్రి పదవి కూడా రాజీనామా చేసిన గొప్ప వ్యక్తి అని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమం లో గొల్లపెల్లి మాజీ ఏ ఎం సి చైర్మన్ కాంపెల్లి హన్మాండ్లు, గొల్లపెల్లి మాజీ ఉపసర్పంచ్ మారం శేఖర్, ఏ ఎం సి డైరెక్టర్ జెరిపోతుల కొమురయ్య, కొంద్ర తిరుపతి, తడగొండ విజయ్ కుమార్, ఇప్ప మల్లేష్, చెవులమద్ది గంగాధర్, బోనగిరి వెంకటేష్, భోజనపు శ్రీనివాస్, మద్దూరి నవీన్, చెవులమద్ది మల్లేష్, జంగిలి శ్రీనివాస్, గొల్లపెల్లి రాజకుమార్, నక్క అశోక్, చెవులమద్ది తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతుల కోసమే

**-ధాన్యం విక్రయించిన 4రోజుల్లో ఖాతాల్లో డబ్బులు**

**-సింగిల్ విండో ఆధ్వర్యంలో 8 గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

చిగురుమామిడి, ప్రభాత వార్త :

రైతుల సౌలభ్యం కోసం ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెంకటరమణారెడ్డిలు పిలుపునిచ్చారు. ఆదివారం రోజున కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరిలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు రిబ్బన్ కట్ చేసి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. 17శాతం తేమ ఉండలని, ధాన్యం తూకం వేసిన 4రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని చెప్పారు. గ్రేడ్ "ఏ ఖ రకం ధాన్యానికి 2389 అని, సాధారణ రకం ధాన్యానికి 2369 రూపాయలను ప్రభుత్వం మద్దతు ధరగా చెల్లిస్తుందన్నారు. రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని తొందరపడి దళారులకు విక్రయించి నష్టపోవద్దని వారు పేర్కొన్నారు. రైతులు పండించిన ప్రతి చివరి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఎవరు అధైర్యపడవద్దని చెప్పారు. రైతులు పండించిన సన్న వడ్లకు 500రూపాయల బోనస్ కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని అన్నారు. సింగిల్ విండో ఆధ్వర్యంలో మండలంలోని సుందరగిరి, బొమ్మనపల్లి, గునుకులపల్లి, చిన్న ముల్కనూర్, నవాబుపేట, రామంచ, రేకొండ, సీతారాంపూర్ సెంటర్ లను ప్రారంభించినట్లు చైర్మన్ రమణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముద్దసాని రమేష్, ఎంపీడీవో టి విజయ్ కుమార్, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, డైరెక్టర్లు బండి లక్ష్మి, మాచమల్ల లచ్చవ్వ, కూతురు రవీందర్ రెడ్డి, ముద్రకోల రాజయ్య, అందె స్వామి, పేరాల లక్ష్మి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఓరుగంటి భారతీదేవి, మహమ్మద్ కుతుబుద్దిన్, ఆలయ డైరెక్టర్ పూల లచ్చిరెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్, కాంగ్రెస్ నాయకులు చిటుమల్ల రవీందర్, అందే సురేష్, బి ఆర్ ఎస్ నాయకులు రామోజు కృష్ణమాచారి, తాళ్లపల్లి కిరణ్ కుమార్, ఏఈవోలు, జీపీవోలు, సింగిల్ విండో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలనలో విజయ దీపావళి... వొడితల ప్రణవ్



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** వికసిత భారతావనిలో ఎన్నో పండుగలు, పర్వదినాలు ఉన్నప్పటికి అటు ఉత్తర భరతంలోని ఇటు దక్షిణ భరతంలో గాని ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో ప్రజలు అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకునే దీపావళి పండుగ శ్రీ మహాలక్ష్మి (శ్రీమన్నారాయణున్ని) అమ్మవారి దీపావళి నోముల రూపంలో తెలంగాణ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఇంటిల్లిపాది మహాలక్ష్మి అమ్మవారిని కొలుచుకునే పరమ పవిత్ర పండుగ... ఈ దీపావళి పండుగ... రాష్ట్ర ప్రజాపాలనలో విజయ దీపావళిగా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు ఘనంగా జరుపుకోవాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించడానికి నాడు పార్లమెంట్ లో తెలంగాణ ఇచ్చింది... ఏఐసిసి అధినేత్రి సోనియా గాంధీ... తెచ్చింది కాంగ్రెస్... పది సంవత్సరాల పాటు బంగారు తెలంగాణ కొందని చేతుల్లో బంది అయిపోయిందని ప్రణవ్ ఆవేదన వ్యక్తం చేశారు. పదవి సంవత్సరాల కాలాన్ని, ప్రజల సొత్తును దోచుకుతిన్న వారి పై విరోచిత పోరాటం చేసి 2023లో జరిగిన అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరి వాకిట్లో విజయ దీపావళి చిచ్చుబుడ్లు, కాకరపువ్వులు, మిరుమిట్లుగొలుపుతూ వెలుగులు వెదజల్లుతున్నాయని, ఆ వెలుగులే... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలు అని ప్రణవ్ పేర్కొన్నారు. అందులో మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, అర్హులైన పేదలకు పెన్షన్లు, రైతు భరోసా, భూ భారతి, సన్న బియ్యం లాంటి పథకాలను ప్రభుత్వం అర్హులైన పేదలందరికి అందజేస్తుందని అన్నారు. ప్రభుత్వ పరంగా ఆర్థికపరమైన కొన్ని ఒడిదుడుకులు ఉన్నప్పటికి ఏ సంక్షేమ పథకాన్ని నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని 5 మండలాల మారుమూల గ్రామాన్ని పరిగణలోకి తీసుకొని మౌళిక సదుపాయాలు కల్పిస్తూ మొదటి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను చూసి కొన్ని ప్రతిపక్ష పార్టీలు ఒర్వలేక రాజకీయంగా చీకటి ఒప్పందాలను చేసుకోని వారి స్వార్ధ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద చల్లుతున్నారని, వారికి కొద్ది రోజుల్లో నియోజకవర్గ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వొడితల ప్రణవ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బిసి సామాజిక వర్గాలకు ఇచ్చిన మాటలకు కట్టుబడి సమగ్ర కులగణన నిర్వహించి రాజ్యాంగబద్దంగా బిసిలకు దక్కవలసిన 42 శాతం రిజర్వేషన్లను ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ఆమోదింపచేసి గవర్నర్ కు, రాష్ట్రపతికి పంపించడం జరిగిందని, ఆరుమాసాలు గడిచి పోయిన ఎలాంటి స్పందన లేదని అన్నారు. తెలంగాణలో బిసిల పట్ల బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చిత్తశుద్ది ఉంటే కేంద్రంతో కొట్లాడి 42 శాతం బిసి బిల్లు ఆమోదింపచేయాలని వొడితల ప్రణవ్ డిమాండ్ చేశారు. 42 శాతంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం అధికారులు నోటిఫికేషన్ జారీ చేసిన అనంతరం ఉత్పన్నమైన పరిణామాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్దంగా రాజ్యాంగానికి లోబడి న్యాయపరంగా చేస్తున్న పోరాటానికి ప్రజలకు చూడా మీదకి సమ్మతి తెలుపుతూ లోలోపట సమస్యలు సృష్టిస్తున్నారని వొడితల ప్రణవ్ ఆవేదన వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్ల అమలు కై బిసి సంఘాల జేఏసి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బంద్ లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు బంద్ లో పాల్గొనడం హత్య చేసిన వాళ్ళే.... సంతాపం ప్రకటించినట్లుగా ఉందని.... కాంగ్రెస్ నేత ప్రణవ్ బాబు బిజెపి నేతల తీరుపై మండిపడ్డారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలోని బిజెపి మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ప్రధానమంత్రి మోదీని ఒప్పించి 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపిస్తే తెలంగాణ ప్రజల్లో నిజమైన దీపావళి వెలుగులు వెదజల్లుతాయని ప్రణవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కాంగ్రెస్ పార్టీ తరపున స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం బిసిలకు బి ఫాం లకు కేటాయిస్తామని, బిసిల సమగ్ర అభివృద్ధిలో భాగాంగనే వారికి రాజకీయంగా అధికారాలు కట్టబెట్టడానికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పని చేస్తుందని, దీనిపై ఎవరికి ఎలాంటి అపోహాలు లేవని ప్రణవ్ బాబు అన్నారు. దీపావళి పండుగ పర్వదినాన్ని నియోజక వర్గంలోని సబ్బండ వర్గాల ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## రహదారుల పై పంట ధాన్యాన్ని ఆరబెట్టకండి

-- ప్రమాదాల నివారణకు సహకరించండి



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలంలోని వల్భాపూర్ నుండి మామిడాల పల్లి వరకు గల ప్రధాన రహదారుల పై రైతులు వారి ధాన్యాన్ని ఆరబెట్టడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని నివారించేందుకు రైతులు సహకరించాలని ఆదివారం ఎస్ఐ ఆవుల తిరుపతి కోరారు. రహదారుల పై ధాన్యాన్ని ఆరపెట్టడముతో వాహన చోదకులకు ఒకేదారి ఉండడంతో ప్రమాదాలు జరిగి మన రైతుల కుటుంబ సభ్యులే మరణించి కుటుంబాలు రోడ్డున పడ్డాయని, రైతులు గ్రామాల్లో ఖాళీ ప్రదేశాల్లో ఆరబోసుకోవాలని, రహదారులు ప్రజా వినియోగానికి సంబంధించినవని, ప్రజల ప్రాణ రక్షణ మన అందరి బాధ్యత, రహదారుల చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.

-- టపాసుల విక్రయదారులు జాగ్రత్తలు పాటించాలి...

వీణవంక మండల కేంద్రంతో చల్లూరు తదితర గ్రామాల్లో దీపావళి పండుగ సందర్భంగా సంబంధిత శాఖల నుండి టపాసులు విక్రయదారులు అనుమతులు పొందినప్పటికి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ ఆవుల తిరుపతి సూచించారు.

## మర్రిపల్లి గూడెంలో వాలీబాల్ క్రీడలు



**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం గ్రామంలో దీపావళి పండుగ సందర్భంగా వాలీబాల్ క్రీడలు ప్రారంభించారు. ఈ క్రీడల పోటీలో ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ గ్రామాల వాలీబాల్ క్రీడాకారుల జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో మర్రిపల్లిగూడెం గ్రామంలోని క్రీడా అభిమానులు, యువత, పోలీస్ శాఖకు చెందిన ఎస్ఐ వీరభద్ర రావు, ఎస్ఐ మధు పాల్గొన్నారు. మర్రిపల్లిగూడెం గ్రామం క్రీడాకారుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ క్రీడలు నిర్వహించబడ్డాయి. ఈ వాలీబాల్ క్రీడలు గ్రామంలోని యువతను క్రీడల్లో పాల్గొనడానికి ప్రోత్సహించడం, వారి నైపుణ్యాలను వెలికితీయడం లక్ష్యంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, యువతను ఆరోగ్యవంతమైన జీవనశైలి వైపు నడిపించడం జరుగుతుందని ఎస్ఐ వీరభద్రరావు అన్నారు. ఈ క్రీడల ద్వారా గ్రామంలోని యువతకు క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, వారి మధ్య ఐక్యతను పెంపొందించడం, ఆరోగ్యవంతమైన జీవన శైలిని పోత్సహించడం జరుగుతుందని ఎస్ఐ మధు అన్నారు.



# హుజూరాబాద్ వార్త

## చలికి వణుకుతున్న నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణి

**కమలాపూర్, ప్రభాత వార్త:**





కమలాపూర్ మండలంలో చలికి వణుకుతున్న నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కమలాపూర్ కాంగ్రెస్ సేవాదల్ మండల అధ్యక్షులు శనిగరపు రమేష్ నిర్వహించారు. ఆదివారం కమలాపూర్ మండల కేంద్రంలోని ఖాసీంపల్లిలో నిరుపేద వృద్ధులకు, మహిళలకు, చిన్న పిల్లలకు, కమలాపూర్ కొత్త బస్టాండ్ లో ఉన్న అనాథ వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శనిగరపు రమేష్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కొరకు తన వంతు కృషి చేస్తానని తెలిపాడు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ టౌన్ కాంగ్రెస్ నాయకులు పుల్ల సునీల్ కుమార్, పుల్ల సుభాష్, శనిగరపు రోహిత్, శనిగరపు ప్రశాంత్, శనిగరపు కళ్యాణ్, పుల్ల యశ్వంత్, కొయ్యడం మని, పులి వెంకట్ రమణ, మున్నా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పంచాయితీ కార్యదర్శుల సంఘం ఎన్నిక...

-- అధ్యక్షునిగా అంజయ్య



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల పంచాయితీ కార్యదర్శుల నూతన సంఘం శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షునిగా కె. అంజయ్య (వల్భాపూర్), ప్రధాన కార్యదర్శిగా బి. రవి (ఇప్పలపల్లి), గౌరవ అధ్యక్షుడిగా ఆర్. కిషన్ (గంగారం), ఉపాధ్యక్షులుగా ఎ. యశోద (వీణవంక), ఆర్ . హరీష్ (రెడ్డిపల్లి), సంయుక్త కార్య దర్శులుగా కె. ఐలోని (ఎలబాక), పి. సుష్మా (పోతిరెడ్డిపల్లి) కోశాధికారి గా ఎల్. కృష్ణ (ఘన్ముకుల), కార్య వర్గ సభ్యులుగా పి. సందీప్ (దేశాయిపల్లి), ఎం. రాజు (కిష్టంపేట), జి. స్వప్న (మల్లన్నపల్లి) కె. రజిత (బొంతుపల్లి), బి. నరేష్(శ్రీరాములపేట), ఎం. శరత్ (రామకృష్ణాపూర్)లు ఎన్నుకోబడ్డారని అధ్యక్షుడు అంజయ్య తెలిపారు.

# రాజకీయాలను శాసించే స్థాయికి యాదవులను సంఘటితం చేస్తాం

## యాదవ సంఘాల ఉమ్మడి జిల్లా కన్వీనర్ కొమురయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త:

రాజకీయాలను శాసించే స్థాయికి యాదవులను సంఘటితం చేస్తామని ఉమ్మడి కరీంనగర్ జిల్లా యాదవ సంఘాల కన్వీనర్ కొమురయ్య అన్నారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేవం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాభా పరంగా 22శాతం యాదవులు ఉన్నారని, కానీ రాజకీయ అవకాశాలు మాత్రం లభించడం లేదని అభిప్రాయపడ్డారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో అధిక సంఖ్యలో యాదవులను నిలబెట్టి గెలిపించుకుంటామని అన్నారు. ఎన్నికల్లో పోటీ పడాలనుకుంటున్న యాదవ ఔత్సాహికులకు ఎన్నికల్లో గెలవడమెలా అనే విషయమై మోటివేటర్స్‌తో శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 24న శుక్రవారం కరీంనగర్ చెంజర్ల వద్ద గల ఫాంహౌజులో ఉదయం 10 నుండి సాయంత్రం 4గంటల వరకు శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. ఎన్నికల్లో పోటీ పడాలనుకుంటున్న యాదవ నేతలు శిక్షణ తరగతుల్లో పాల్గొని



విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రతీ ఆదివారం యాదవులేవరూ కూడా మద్యం, మాసం ముట్టవద్దని కోరారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేన రాజేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతియాదవ్, దుండు రాజయ్యయాదవ్, తమ్మడబోయిన ఓదెలు, కుమార్ యాదవ్, నాగారపు సత్యనారాయణ, చిలారపు పర్వతాలు, మేకల రాజేందర్, అట్ల సాగర్, రాజం మహంతక్రిష్ణ, పోసాని శ్రీనివాస్ యాదవ్, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, బత్తిని లక్ష్మన్, గొడుగు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల వినయ్ కుమార్ ని అభినందించిన ఎస్సై రమేష్

ఓదెల,ప్రభాత వార్త:





ఓదెల మండలంలోని పోకపల్లి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఆవుల దేవేందర్ కుమారుడు ఆవుల వినయ్ కుమార్ గ్రూప్2లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ జనరల్ అడ్మినిస్ట్రేషన్ తెలంగాణ సెక్రటరీ హైదరాబాదులో ఉద్యోగం సాధించి నిన్న నియామక పత్రం అందుకున్నారు ఈ సందర్భంగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ హెడ్ కానిస్టేబుల్ ఆవుల దేవేందర్ కుమారుడు ఆవుల వినయ్ కుమార్ ని అభినందించినారు ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ ఉద్యోగం సాధించడంలో ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు విధి నిర్వహణలో ఎన్ని వత్తులు ఉన్న పిల్లలు చదువుల పట్ల వహించవద్దని వారిని ఉన్నత చదువులు చదివే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు

## ప్రభుత్వ ఆసుపత్రికి దిండ్లు వితరణ

గార్ల, అక్టోబర్19 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగుల సౌకర్యార్థం కోసం బయ్యారం మండల ఇరుసు లాపురం ఆశ్రమ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న గార్ల మండల కేంద్రానికి చెందిన గుగులోత్ భద్రు దిండ్లు వితరణ చేశారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి డాక్టర్ హనుమంతరావు వైద్య సిబ్బందికి 1,600రూపాయల విలువైన 12 దిండ్లు లను అందించారు. ప్రభుత్వ ఆసుపత్రులో వైద్యులు అందిస్తున్న మెర్కుగెన వైద్యంను రోగులు సద్వినియోగం చేసుకోవాలని భద్రు కోరారు. ఈ సందర్బం గా వైద్యులు డాక్టర్ హనుమంతరావు, వైద్య సిబ్బంది రోగుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు కోల కుమార్ గౌడ్, యువజన నాయకులు షేక్ యాకూబ్ పాష, భూక్య రాంకుమార్, వైద్యులు, సిబ్బంది, తదితరులున్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడికి వేములవాడ రాజన్న ప్రసాదం

చందుర్తి అక్టోబర్ 19 ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రసాదాన్ని ఆదివారం అందజేశారు. రాష్ట్ర బిజెపి కార్యాలయంలో సర్దార్ వల్లభాయి పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రస్థాయి కార్యశాలలో పాల్గొని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి లడ్డు ప్రసాదం అందజేసి కండువాతో సన్మానించారు.

## లక్ష్మమ్మకు నివాళులు అర్పించిన బిజి క్లైమెంట్

తిరుమలాయపాలెం, అక్టోబర్ 19 (ప్రభాత వార్త)

పలు పత్రికలలో సుదీర్ఘకాలం పనిచేసి తిరుమలాయపాలెం ఆర్గాన్ రిపోర్టర్గా విధులు నిర్వహిస్తున్న సుబ్లేడు గ్రామానికి చెందిన కురపాటి విజయ్ తల్లి అనారోగ్యంతో మృతి చెందగా, స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న సిపిఐ ఖమ్మం జిల్లా నాయకులు కార్పొరేటర్ బిజి క్లైమెంట్ మాజీ డిప్యూటీ కలెక్టర్ గులగట్టు ఎల్లయ్య, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు చిలకబతిని కనకయ్య ఉపాధ్యాయులు కె.వి రత్నం, జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ సుబ్లేడు గ్రామంలోని ఆమె నివాసంలో మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుమారుడు విజయ్ ను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఆదివారం మధ్యాహ్నం జరిగిన లక్ష్మమ్మ అంత్యక్రియలలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూరపాటి విజయ్ తో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఒక దళిత కుటుంబంలో జన్మించిన ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని ఒక ఉన్నతమైన స్థానాన్ని స్థాపించారని కులమతాలకు అతీతంగా అందరి ప్రేమ అభిమానాలు సంపాదించిన విజయ్ కుమార్ కు మాతృ యోగం కలగడం విచారకరమని వారు తెలిపారు.

పెద్దపల్లి వార్త

## కాంగ్రెస్‌లో పలువురి చేరికలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



కాంగ్రెస్ అంతర్గాం మండల నాయకులు బానోతు తిరుపతి నాయక్, మండల అధ్యక్షుడు హనుమాన్ రెడ్డి ఆధ్వర్యంలో 30 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో అంతర్గం గ్రామ మాజీ ఉప సర్పంచ్ ధారవేణి సంతోష్, తమ్మనవేని మణికుమార్, అజయ్, ప్రవీణ్‌తో పాటు పలువురున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి పథకాలకు ఆకర్షితులయ్యే కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాంపల్లి సంతోష్, ప్రశాంత్‌తోపాటు పలువురున్నారు.

## రిక్రియేషన్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులకు ఆత్మీయ సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:




రిక్రియేషన్ క్లబ్ పెద్దపల్లి నూతన కార్యవర్గ సభ్యులకు ఆదివారం పెద్దపల్లిలోని ఎన్ఎస్ భవన్ పాత రామకృష్ణ టాకీస్ లో ఘనంగా ఆత్మీయ సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప సురేందర్ పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించారు.ఈ సందర్భంగా కొట్టే సదానందం, జనార్ధన్ రావు, కె. శెట్టి వేణు, కిషన్ రెడ్డి, మహేందర్, అక్కపాక తిరుపతి, ఎల్లంకి మారుతి, వీరేశ్వర రావు, లింగారావు, రవి లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు వేముల రామ్మూర్తి, బాలకిషన్, జకోటియా మాతంగి శ్రీనివాస్, మడిపల్లి శంకర్, సామ్ రెడ్డి, ఎల్లంకి ప్రకాష్, నరేంద్ర చారి, బొడ్డుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల డిసిసి అధ్యక్ష నియామకానికి ప్రజాభిప్రాయ సేకరణ

### -జగిత్యాల, గొల్లపల్లిలో పలువురుని సంప్రదించిన ఏఐసీసీ పరిశీల కులు జై కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల డిసిసి అధ్యక్ష నియామకానికి ఆదివారం జగిత్యాల జిల్లాలో ప్రజాభిప్రాయం సేకరించారుకాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాకు ఏఐసీసీ పరిశీలకులుగా డాక్టర్ కె జై కుమార్ టిపిసిసి అబ్జర్వర్గా కేతువురి వెంకటేష్ టీపీసీసీ కోఆర్డినేటర్ గా బాసితు నియమించారు. కాగా వీరు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని నియామకానికి శుక్రవారం గొల్లపల్లి రోడ్డులోని ఓ ఫంక్షన్ హాలులో సమావేశం ఏర్పాటు చేసి జగిత్యాల డిసిసి అధ్యక్ష పదవి కోసం దరఖాస్తులు స్వీకరించారు. ఇందులో డిసిసి అధ్యక్ష పదవి కోసం 36 దరఖాస్తులు వచ్చినాయి. దరఖాస్తుల పరిశీలించిన అనంతరం ఏఐసీసీ పరిశీలకులు డాక్టర్ కె జై కుమార్ఆధ్వర్యంలో ఆదివారం డిసిసి అధ్యక్ష పదవి కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పూర్తిస్థాయిలో సేకరించి జిల్లాలోని



జగిత్యాల పట్టణం గొల్లపల్లి మండలం తదితర ప్రాంతాలలో సామాన్య ప్రజలను దుకాణ దారులను హోటల్లో ఆటో లో ప్రయాణిస్తున్న ప్రయాణికులను,మార్కెట్లో సామాన్య వ్యక్తులను కలుసుకొని ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నారు.

# గంగాధర లో డిగ్రీ కళాశాల మంజూరు

పేద మధ్య తరగతి విద్యార్థులకు డిగ్రీ కళాశాల కలను సహకారం చేసిన ఎమ్మెల్యే

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమళ్ళ మనోహర్



**గంగాధర,ప్రభాత వార్త :** గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ మాట్లాడుతూ... గంగాధర మండలం చొప్పదండి నియోజకవర్గం కేంద్రంగా నాలుగు మండలాలకు చెందిన గ్రామాల ప్రజలు పనుల నిమిత్తము గంగాధర మండలానికి వస్తారని విద్యార్థులు అభ్యసించాలంటే 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న కరీంనగర్ పట్టణానికి వెళ్లవలసి వస్తుందని చాలామంది విద్యార్థులు చదువు మధ్యలోనే వదిలేస్తున్నారని పేర్కొన్నారు డిగ్రీ కళాశాల ఏర్పాటు 20 గ్రామల విద్యార్థుల కు ఉన్నత విద్య అందుబాటులోకి వస్తుందని తెలిపారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలని సంకల్పించారని గుర్తు చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి గంగాదర లో డిగ్రీ కళాశాల మంజూరు చేయించాలని పేర్కొన్నారు. మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడం వల్ల చాలామంది విద్యార్థులకు ఉన్నత విద్యా చదివే అవకాశం లభిస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో చొప్పదండి నియోజకవర్గం ఎడ్యుకేషన్ హబ్ గా ఏర్పడుతుందని తెలిపారు.డిగ్రీ కళాశాల మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు చొప్పదండి నియోజకవర్గం విద్యార్థుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుచ్చయ్య, సత్తు కనకయ్య, రోమాల రమేష్,బూర్గు గంగన్న, సాగి అజయ్ రావు, కర్ర విద్యాసాగర్ రెడ్డి, బాపురెడ్డి, పడిత పెల్లి కిషన్, కర్ర బాబు రెడ్డి, వేముల భాస్కర్,దోర్నాల శ్రీనివాస్ రెడ్డి,వేముల అంజి, దోమకొండ మహేష్, తదితరులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థులు

మల్యాల , ప్రభాతవార్త



మల్యాల మండలంలోని తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాల చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మానస తెలిపారు, ఆదివారం రోజు కరీంనగర్ లో జరిగిన ఉమ్మడి జిల్లా సీనియర్ ఖో ఖో పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన పాఠశాలకు చెందిన విద్యార్థులు రేవంతి, సంజన, రాణవి, జాస్మిక, సంజన లను ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మానస, పి ఈ టి మాదురిక లు అభినందించారు,

# హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో “స్నేహ మిలన్“

చొప్పదండి ప్రభాతవార్త,



పట్టణంలోని వరలక్ష్మి పంక్షన్ హాల్ లో హిందూ ఉత్సవ సమితి ముఖ్య కార్యకర్తలు దాతల తో స్నేహ మిలన్ కార్యక్రమం హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి రాబోవు కార్యక్రమాలు, చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు, రాంలీల కార్యక్రమ జరిగిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించటంతో పాటు, హిందూ ఉత్సవ సమితి కోశాధికారి దండే మహేష్ వార్షిక ఆదాయ వ్యయాలను ప్రకటించగా సభ్యులందరు ఆమోదించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత డిసిటిగుర్రం ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ హిందూ సమాజ సంఘనే ధ్యేయంగా పట్టణంలో పలు కార్యక్రమాలు చేయడం, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం హిందువులు ఐకమత్యం అవుతున్నారని అనడానికి నిదర్శనం అని, హిందువులందరూ ఏకమై సనాతన ధర్మాన్ని కాపాడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ, వ్యవస్థాప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునిందర్, రాంలీల కన్వీనర్ కటుకం మహేశ్, కోకన్వీనర్ మోలుమురి రమేష్, కోశాధికారి దండే మహేష్ ఉత్సవ సమితి సభ్యులు సిరిపురం భూమయ్య, కొల్లూరి ఆనందం, దూస రాము, దండే లింగన్న, గుండేటి శివ శంకర్, గుర్రం రాంరెడ్డి, తొడుపునూరి లక్ష్మయ్య, ఒల్లాల కృష్ణ హరి, జగన్, పబ్బ సత్యనారాయణ, అనుమండ్ల సత్యం, బ్రహ్మణపెల్లి నాగరాజు, అనుపురం లింగయ్య, చల్ల అనూష్, అనుకారి సాయిక్రిష్ణ, గుర్రం సమర్ రెడ్డి, పుదరి మధు, శ్రీగాద హరీష్, గంగు సంపత్, జాగిరి రాజేందర్, కోటగిరి ప్రశాంత్, మేడి శ్రీనివాస్, దండే సత్యానందం, మోలుమురి అశోక్, అర్థవెల్లి శ్రీనివాస్, సులువ సంతోష్, స్వర్గం మహేష్, వరుణ్, సిరిపురం గంగారాం, శ్రీనివాస్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటపాట సీజన్ 2 లో గడ్డం రమేష్ కు బెస్ట్ సింగర్ గా అవార్డు ప్రధానం

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణానికి చెందిన గడ్డం రమేష్ కు ఆటపాట సీజన్ 2 ఫైనల్ లో బెస్ట్ సింగర్ అవార్డును ప్రధానం చేశారు ఈ మేరకు దూరదర్శన్ యాదగిరి ఛానల్ లో ప్రసారమవుతున్న ఆటపాట సీజన్ 2 లో ఆయన పాల్గొని తన తన యక్ష గానాన్ని జానపద గానాన్ని వినిపించడంతో పోటీలలో న్యాయ నిర్ణయితలుగా పాల్గొన్నవారు ఆయన పాటకు పరవశించిపోయి50 మందిలో ఆయనను బెస్ట్ సింగర్ అవార్డుకు ఎంపిక చేసి అవార్డును అందజేశారు హైదరాబాదులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గడ్డం రమేష్ పాల్గొని తన గానాన్ని అత్యంత అద్భుతంగా వినిపించారు గత 30 వసంతాలుగా యక్షగానాన్ని గడ్డం రమేష్ బతికిస్తున్నారు కనుమరుగైపోతున్న కలలను ఆయన బతికిస్తున్నారని పలువురు ఆయన సేవలను కొని ఆడారు ఈ సందర్భంగా దూరదర్శన్ అవార్డు అందుకోవడంతో పలువురు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు

# దీపావళిని ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలి

ప్రమాదాల నివారణకు జాగ్రత్తలే ముఖ్యం:

తెలంగాణ 108 ఈఎంఎస్ రాష్ట్ర కార్యనిర్వాహధికారి బి .సుధాకర్


**చొప్పదండి ప్రభాతవార్త,** భారతదేశంలో అతి ముఖ్య పండుగలో దీపావళి పండుగ ప్రాముఖ్యత ఎంతో ఉందని, దీపావళి పర్వదినాన తెలంగాణ రాష్ట్ర ప్రజలు సురక్షిత దీపావళి జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర 108 ఈ ఎం ఎస్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి సుధాకర్, కరీంనగర్ ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్, కరీంనగర్ మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీపావళి పర్వదినాన జరుపుకునే పండుగ ను తెలంగాణ ప్రజలు సురక్షితంగా జరుపుకోవాలని దీపావళి అంటే చెడుపై మంచి సాధించిన కాంతి పండుగ అని బాణసంచా పేల్చడంలో నిర్లక్ష్యం కారణంగా కొందరి జీవితం చీకటిగా మారే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరు ఇది గమనించి జాగ్రత్తలు పాటించి సురక్షిత దీపావళి జరుపుకోవాలని వారు సూచించారు.దీపావళి పండుగ రోజు అత్యవసర పరిస్థితులు 5 నుంచి 10 శాతం వరకు పెరుగుతాయని గత గణాంకాలు చెబుతున్నాయని, దీనిలో వాహన సంబంధిత ప్రమాదాలు, వాహనేతర గాయాలు, బాణసంచా కాల్చడం వలన కలిగే కాలిన గాయాలు విషపూరిత సంబంధిత అత్యవసర కేసులు పెరిగే అవకాశం ఉందని, ప్రస్తుత రోడ్డు ప్రమాదాల కంటే ఇంకా ప్రమాదాలు పెరుగుతాయని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, భౌతిక దాడులు విద్యుత్ షాకులు వంటి కేసులు కూడా పెరిగే ప్రమాదం ఉందని, దీపావళి నాడు కాల్చే బాణసంచా కాలుష్యంతో పిల్లలకు వృద్ధులకు శ్వాసకోశ సంబంధిత అత్యవసర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని,అస్తమా ,గుండె వ్యాధులు ఉన్న వ్యక్తులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. టపాసులు కాల్చేటప్పుడు ఒంటిపై వదులుగా ఉండే నూలు దుస్తులు మాత్రమే ధరించాలి అని తెలిపారుకాళ్లకు తప్పనిసరిగా చెప్పులు ధరించాలి చిన్నపిల్లలు టపాసులు పేల్చే సమయంలో పెద్దలు పక్కనే ఉండి గమనించాలి, కంటికి అద్దాలు, మాస్కులు ధరించాలి. ఎటువంటి అత్యవసర పరిస్థితి





ఏర్పడిన తక్షణమే 108కి సమాచారం అందించి అంబులెన్స్ సేవలను వినియోగించు కోవాలి.108 అంబులెన్స్ అత్యవసర బృందాల సిద్ధం ఎటువంటి అత్యవసర పరిస్థితులలో నైనా అత్యవసర సేవలు అందించడానికి 108 అంబులెన్స్ అత్యవసర సేవల సిబ్బంది ప్రమాదాలు జరిగే చోట సిద్ధంగా ఉంచుతామని 24/7 అందుబాటులో ఉండి ఘటన స్థలానికి క్షణాల్లో చేరుకునేలాగా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 626 అంబులెన్స్ లు ఉన్నాయని సేవలు అందించేలా ఏర్పాట్లు చేశామని ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే 108 అంబులెన్స్ కు ఫోన్ చేయాలని వారు సూచించారు.

## ఆర్థిక సహాయం అందజేత



**రామడుగు,ప్రభాత వార్త:** రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి సామాజిక వేత్త,టి ఎల్ యువసేన అధినేత తూడి లచ్చన్న ఆర్థిక సహాయం అందించారు. లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ముజిహిద్ కూతురు వివాహానికి రూ.10,000/ సహాయం అందజేశారు. అదే గ్రామంని చెందిన జనగాం రమేష్ ఇంటికి వెళ్లి, ఆయన భార్య ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5,000/ అందజేశారు. ఈ కార్యక్రమంలో , టి ఎల్ యువసేన సభ్యులు,గ్రామప్రజలు పాల్గొన్నారు.

# బరి తెగింపు...!

**సోషల్ మీడియా వేదికగా**

**మీడియాను టార్గెట్..!?**

**వీలైతే లూటీ.. దొరికితే**

**బుజ్జగింపులు..!**

**అధికారుల పర్యవేక్షణ లేకే**

**ఇష్టారాజ్యం..**

**ఎవరు ఏమి**

**చేయలేరంటూ డంకీలు...!**

**నిలువునా దోపిడీ చేస్తూ...సేవా**

**అని చెప్పుకుంటున్న వైనం..!?**

మల్హార్ రావు, అక్టోబర్ 19, ప్రభాతవార్త




మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ప్రశాంతి హెచ్ పి పెట్రోల్ బంకు లో ఆది నుంచి అదే దోపిడీ అనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. పెట్రోలు, డీజిల్ కోసం వచ్చే వినియోగదారులను గమనించి లూటీ చేయడం.. దొరికితే అయ్యో పొరపాటు జరిగింది ఇంకోసారి ఇలా జరగదు అంటు బుకాయింపు, బుజ్జగింపులతో మభ్యపెడుతు గుట్టు చప్పుడు కాకుండా హెచ్ పి పెట్రోలు బంకు దోపిడీ కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. ఈ బంక్ ప్రారంభం నుండి ఇలాగే కొనసాగితున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వినియోగదారులు ఇంత పెద్ద ఎత్తున దోపిడీకి గురవుతున్న సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేమి వల్ల ఈ తతంగం అంతా కొనసాగుతు వస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల నిరక్ష ్యమ్లా.. లేక వా రి కనుసన్నల్లోనే ఇది జరిగుతుం దా అనేది మాత్రం తీసుకునే చర్యలతో రుజుకానున్నట్లు వినియోగదారులు పేర్కొంటున్నారు. కాగా శనివారం తాడిచెర్ల గ్రామానికి చెంది న వినియోగదారుడు బంక్ సిబ్బంది చేసిన మోసాన్ని గమనించి గట్టిగా నిలదీయగా గన్ ట్యాపరింగ్ వ్యవహారం బట్ట బయలై పలు పత్రికల్లో ప్రచురణ కావాడంతో అనేక మంది వినియోగదారులు విశేషంగా స్పందించారు. తమకు ఇలాగే జరిగిందని సిబ్బందిని ప్రశ్నించగా బుజ్జగింపులతో సద్దుమనిగించి చేతులు దులుపుకున్నారని పలువురు తెలుపుతున్నారు. వినియోగదారులను నిలువునా దోపిడీ చేస్తున్న సంఘటన విషయం బయటకు రావడంతో బంకు యజమాని ఊరికి సేవా చేయాలనే దృక్పథంతో రూ కోటి రూపాయలతో బంక్ పెట్టాను. జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సేవా కార్యక్రమాలు చేశా అని కొత్త పల్లవి ఎత్తుకోవడం కొసమెరుపు. ఏదేమైనా ఈ వ్యవహారం పై హెచ్ పి పెట్రోలియం సేల్స్ అధికారులు, జిల్లా పౌరసరఫరాల అధికారులు విచారణ జరిపి కఠిన చర్యలు తిసుకోవాలని వినియోగదారులు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు యువతకు ప్రోత్సాహకాన్ని అందిస్తుంది

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి**

**దుద్దిల్ల శ్రీనుబాబు**

**డిపిఎల్10 క్రికెట్ టోర్నమెంట్**

**బహుమతి ప్రధానోత్సవం**

**విజేతలకు బహుమతులు**

**అందజేసిన శ్రీనుబాబు**

కాటారం, అక్టోబర్ 19, ప్రభాతవార్త



కాటారం మండలం ధన్వాడ గ్రామంలో ఆదివారం నిర్వహించిన డిపిఎల్ 10 క్రికెట్ టోర్నమెంట్లో విజయం సాధించిన,విన్నెర్




జిసిపి టీం మరియు రన్నర్ అప్ హరీష్ 11 టీం జట్లకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు బహుమతులు అందజేస్తూ క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, పట్టుదల, జట్టు స్ఫూర్తి వంటి విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. యువత దేశ భవిష్యత్తు అని, వారు చదువుతో పాటు క్రీడలలోనూ ప్రతిభ చూపి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. క్రీడా మైదానంలో చూపించే కృషి, క్రమశిక్షణ జీవితంలో కూడా విజయానికి దారి తీస్తుందని పేర్కొన్నారు. అదే విధంగా యువత సామాజిక సేవ, ప్రజాసేవ రంగాల్లో ముందుకు రావాలని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ యువతకు ప్రోత్సాహంగా నిలుస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మార్కెట్ కమిటీ కాటారం చైర్పర్సన్ అంతకాని తిరుమల సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షుడు వేమునూరు ప్రభాకర్ రెడ్డి, మహదేవపూర్ సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కామిడి వెంకట్ రెడ్డి, చీర్ల తిరుపతి రెడ్డి, భూపెల్లి రాజు, యూత్ కాంగ్రెస్ మంథని డివిజన్ అధ్యక్షుడు చీమల సందీప్, యూత్ కాంగ్రెస్ కాటారం మండల అధ్యక్షుడు చిటూరి మహేష్ గౌడ్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు, మాజీ ఎంపీటీసీ జాడి మహేశ్వరి రమేష్, కుంభం స్వప్న రెడ్డి, గద్దె సమ్మిరెడ్డి, మాచర్ల రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# నగర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

## నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

వరంగల్ అక్టోబర్ 19 ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి నగర ప్రజలకు దీపావళి పండుగ సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగాఎల్ మేయర్ మాట్లాడుతూ దీపావళి వెలుగుల పండుగని, అంధకారాన్ని తొలగించి వెలుగు ప్రసరించే ఈ పండుగ మనకు ఆనందం, శాంతి, ఐక్యతను తీసుకువచ్చాలని ఆకాంక్షి ంచారు. ప్రజలంతా సురక్షి తంగా, పర్యావరణ హితంగా దీపావళిని జరుపుకోవాలని కోరారు. పటాకుల వలన కలిగే కాలుష్యాన్ని తగ్గించే దిశగా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి. స్వచ్ఛమైన వరంగల్ నిర్మాణంలో భాగస్వాములవుదాం" అని తెలిపారు

# జిల్లాస్థాయి ఖో ఖో ఎంపిక పోటీలను ప్రారంభించిన జంగా.రాఘవరెడ్డి

అక్టోబర్ 19 కాజిపేట్ మండల్(ప్రభాతవార్త)



ఉమ్మడి వరంగల్ జిల్లా ఖో ఖో సంఘం ఆధ్వర్యంలో స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పురుషులు,మహిళలకు ఖోఖో ఎంపిక పోటీలు నిర్వహించారు.తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్, జంగా.రాఘవరెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి వరంగల్ జిల్లా రాష్ట్ర స్థాయిలో అనేకసార్లు ప్రథమ స్థానంలో నిలుస్తూ వస్తూనే ఉంది అదే సాంప్రదాయాన్ని రాబోయే రోజులలో కూడా కొనసాగించాలని క్రీడాకారులకు కావాల్సిన వసతులు సదుపాయాల అన్నిటిని కూడా తాము సహకరిస్తున్నామని మునుముందు కూడా అదే విధంగా మరింత ఉన్నత స్థాయిలో సమకూరుస్తామని మీరు కేవలం ఆటపైన దృష్టి పెట్టి జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కోకో సంఘం ప్రధాన కార్యదర్శి తోట శ్యాం ప్రసాద్,రామన్ స్కూల్స్ కరస్పాండెంట్ రాజేష్ కుమార్ , భూపాలపల్లి జిల్లా డివైస్ ఓ రఘు, ఉమ్మడి సంఘం జిల్లా బాధ్యులు సదానంద గట్టి గొప్పల సురేష్ మానుపాటి రమణ, రాజారపు రమేష్,నారాయణ, గోనెల సదానందం సుంచు రామ్మూర్తి, కోట రాంబాబు,ఆవారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# హిందూ బంధులందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు

## బిజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

వరంగల్ సిటీ అక్టోబర్ 19 ప్రభాతవార్త



లోకమంతా వెలుగులు నింపే దివ్యమైన దీపావళి పండుగ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రజలకు బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ జేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చీకటిని తరిమికొట్టి వెలుగును ఆహ్వానించే ఈ పండుగ, అందరి జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు, విజయాల కాంతులు నింపాలని ఆకాంక్షి ంచారు. లక్షీ ్మదేవి ఆశీస్సులతో సిరిసంపదలు, సుఖసం తోషాలు మీ ఇంట నిత్యం వెలుగులు నింపాలని కోరుతూ ఈ దీపాల పండుగను అందరూ సంతోషంగా, ఐకమత్యంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

# గొర్రెల కాపరుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

-జిఎంపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్య



నర్సంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త

గొల్లకురుమల, గొర్ల కాపరుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయాని తెలంగాణ గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్య అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ పట్టణ కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జీఎంపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కడబోయిన లింగయ్య హాజరై మాట్లాడుతూ మన సంఘం పోరాట ఫలితంగా గొర్రెలకు మేకలకు సంవత్సరానికి మూడుసార్లు నట్టల మందు పంపిణీ జరిగిందని, గత రెండు సంవత్సరాలుగా నట్టల మందు పంపిణీ చేయకుండా ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటని ఆయన అన్నారు, స్థానిక వెటర్నరీ హాస్పిటల్లో సరైన మందులు లేక మూగజీవాల పెంపకం దారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. గ్రామాలలో సరైన వెటర్నరీ సిబ్బంది లేక మూగజీవాలకు సరైన వైద్యం అందక మూగజీవాలు చనిపోతున్నాయని, మూగజీవాల పెంపకం దారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు, గొల్లకురుమలు దేశ సంపదను పెంచడంలో ప్రత్యక్షంగాను, పరోక్షంగానూ కృషి చేస్తున్నారని ఆయన అన్నారు, మాంస ఉత్పత్తుల్లో, భూసారము పెంచడంలో గొర్రెల మేకల పెంపకం దారులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన అన్నారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీలో భాగంగా రెండు లక్ష రూపాయలు నగదు బదిలీ చేస్తానని హామీ ఇచ్చి మొఖం చాటేసిందని ఆయన మండిపడ్డారు, ప్రమాదంలో చనిపోయిన గొల్లకురుమలకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ప్రతి గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేసి, ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేయాలని, మూగజీవాలకు సరిపడు మందులను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ ఎల్ ఎం స్కీం ద్వారా గొల్లకురుమలకు ఎలాంటి షరతులు లేకుండా లబ్ధి చేకూర్చాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, హక్కులకై గొల్లకురుమలు వృత్తిదారులు ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, జిల్లా కమిటీ సభ్యులు జక్కుల మల్లేష్, రాజులపాటి సూరయ్య, జక్క రవి, పేర్ల రాజకుమార్, నాంచారి కుమారస్వామి, బుస రాజు, జక్క వెంకన్న, బోయిని నాగరాజు, గజ్జి కుమారి, గాదం సమ్మయ్య, నాన్నబోయిన కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# పత్తి నాయక్ తండ మాజీ సర్పంచ్ కు పరామర్శ

చెన్నారావుపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త



మండలంలోని పత్తి నాయక్ తండ గ్రామ మాజీ సర్పంచ్ జాటోత్ స్వామి నాయక్‌ని కాంగ్రెస్ నాయకులు ఆదివారం పరామర్శించారు. మాజీ సర్పంచ్ తల్లి సుక్కమ్మ మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ వారి స్వ గృహానికి చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కడుదూరి సంపత్ రెడ్డి, మాజీ సర్పంచ్ బండి బాలరాజు, మాజీ ఉప సర్పంచ్ ఊరుకొండ లింగస్వామి, మాజీ వార్డ్ మెంబర్స్ మురహరి శంకర్, దయ్యాల లింగమూర్తి, మొగులోజు దామోదర్, జాటోతు రఘు, దారావత్ భీమా, గ్రామ కాంగ్రెస్ నాయకులు మారాటి శ్రీను, దారావత్ రాములు,మిట్యాగి రవీందర్ రెడ్డి, ఊరుగొండ కుమార్ స్వామి తదితరులుపాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా నర్సయ్య గౌడ్

చెన్నారావుపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త



చెన్నారావుపేట బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా తాళ్ళపెల్లి నర్సయ్య గౌడను, ఉపాధ్యక్షునిగా కుండె కుమారస్వామి కురుమలను వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ సమక్షంలో చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య నియమించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ జనాభాలో 60శాతం ఉన్న మనం 42శాతం రిజర్వేషన్లకు కూడా అగ్రకులాలకు చెందిన వారు హైకోర్టు లో పిటిషన్ వేసి అడ్డుకోవడం ఎంత వరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా బీసీ కులాలకు చెందిన వారు బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల విషయాన్ని గ్రహించక పోతే విద్య, ఉద్యోగాలతో పాటు రాజకీయంగా ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బీసీ లు స్పందించి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 42 శాతం రిజర్వేషన్లను సాధించే పోరాటంలో గ్రామాల వారీగా బీసీలు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి, ముదిరాజ్, జిల్లా కార్యదర్శి సంగెం రమేష్, మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మీ ✓, మహిళా ప్రధాన కార్యదర్శి కారుపోతుల శ్రీదేవిలు పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షులదే పార్టీలో క్రియా శీలక పాత్ర

నర్సంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి జిల్లా పార్టీ అధ్యక్షులదే కీలక పాత్ర ఉంటుందని ఏఐసిసి పరిశీలకులు నవజోత్‌పట్నాయక్, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిలు అన్నారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పట్నాయక్, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో టిపిసిసి ఆధ్వర్యంలో ప్రతి జిల్లాకు పార్టీ అధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఎవరైతే పార్టీకి సేవలు అందించారో అలాంటి వారిని గుర్తించి ఎన్నిక చేయాల్సి ఉంటుందన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి ప్రాధాన్యత ఉంటుందని నిబద్ధతత క్రమశిక్షణ కలిగి ఉన్న వారిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికైన జిల్లా అధ్యక్షులు పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరిని చిన్నా పెద్దా తేడా లేకుండా సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. 2014లో కాంగ్రెస్ అధిష్టానం టిక్కెట్ ఇవ్వకున్నా స్వాతంత్య్ర అభ్యర్థిగా పోటీచేసి గెలిచిన అనంతరం తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే మాధవరెడ్డిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకో వాలని పట్నాయక్ కొనియాడారు. పార్టీలో సంస్థాగత నిర్మాణ ఎన్నికలు జరపడం శుభపరిణామమని ప్రతి నాయకుడు తన అభిప్రాయం తెలిపే అవకాశం దొరుకుతుందన్నారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.



# అయ్యప్పదేవాలయంలో ప్రత్యేక పూజలు

నర్సంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాదవ శంకర్ ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు సైప సురేష్ ఉత్తర నక్షత్రం సందర్భంగా పడిపూజ మహోత్సవం ఏర్పాటు చేయగా మహేశ్వరం నివాసితులు కట్కూరి స్వప్న రాంరెడ్డి కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో పడిపూజలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు దేవిశ్శిస్తున్న బృందం గురుస్వాములచే స్వామివారిని అలంకరణ చేయగా పసుపు, కుంకుమ, పుష్పాలు, టెంకాయలు సమర్పించగా అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహాన్ని శిరస్సు పై ధరించి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తూ పదిన్నెట్టాంబడి పై ఆసిన్నం చేయగా పాలు పెరుగు తేనె పంచామృతం తో అభిషేకాలు చేయగా నూతన వస్త్రాలచే అలంకరణ చేస్తూ నైవేద్యం సమర్పిస్తూ పడిమెట్లపైపడిపూజ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హారతులు వెలిగిస్తూ శరణు ఘోష కీర్తనచే పడిపూజ వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో శింగిరికొండ మాధవశంకర్, సైపా సురేష్, దొడ్డ రవీందర్, బండారుపల్లి చెంచారావు, ఇరుకుల్ల వీరలింగం, పాలకుర్తి శ్రీనివాస్, అలంతుల రాము, మల్యాల రాజు, దొడ్డ వేణు తదితర భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా ఉత్తరా నక్షత్రపూజ

ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 19:

మండల కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త అయ్యప్ప దేవాలయంలో స్వామి వారి జన్మ నక్షత్రం ఉత్తరా నక్షత్రం పర్వదినం సందర్భంగా ఆదివారం ఉదయం స్వామి వారికి ఆలయ అర్చకులు ఆనంద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మణికంఠ స్వామికి పాలు పెరుగు తేనె నెయ్యి వివిధ రకాల పండ్లు విభూతి గంధం కుంకుమ పన్నీరువిశేష ద్రవ్యములచే భక్తజన సమూహం నడుమ అభిషేకాలు నిర్వహించారు. అనంతరం 18 మెట్ల పై పడి వెలిగించి స్వామి వారి దివ్య దర్శనము పొంది అనుభూతి పొందినారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# దీపావళి జ్ఞాన జ్యోతి వెలుగులు ప్రతి ఇంట్లో వెలగాలి

నర్సంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త



దీపావళి పండుగను పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ సభ్యుల వారి ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని మహేశ్వరం గ్రామంలో ప్రచార వాహనం ద్వారా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా హిదు జ్ఞాన వేదిక సభ్యులు దీపావళి గురించి మాట్లాడుతూ గురువు తన జ్ఞానాగ్ని తో శిష్యుల తలలో జ్ఞాన జ్యోతి వెలిగించి యోగ మార్గంలో నడిపిస్తాడు అనుటకు గుర్తుగా దీపావళి రోజున ఇంట్లో దీపాలు వెలిగించాలని అలాగే శరీరం బయట అంతటా విశ్వాన్ని నడిపే పరమాత్మ శక్తి ఉంది అనేందుకు గుర్తింపుగా ఇంటి బయట కూడా దీపావళి రోజు దీపాలు వెలిగించాలని తెలిపారు. మనం నివసించే ఇల్లును మానవ శరీరంతో పోలిస్తే, ఇంటి లోపల దీపాలు వెలిగించడం అనేది జ్ఞానాగ్నికి గుర్తు అని, ఇంటి బయట దీపాలు వెలిగించడం పరమాత్మ శక్తికి సంబంధించిన గుర్తుగా ఉందన్నారు. ఇదే దీపాలు వెలిగించే దీపావళి పండుగ లోని నిజమైన రహస్యము. అర్థం తెలుసుకుని ఆచరిస్తే అది జ్ఞాన సాంప్రదాయంగా మారుతుంది అన్నారు. ఈకార్యక్రమంలో త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షురాలు, సభ్యులు కృష్ణవేణి, కృష్ణ, సుజాత కాశయుక్తి , ఈశ్వర్,వంశీ, కృష్ణవేణి, రజిత, లలిత, సుష్మ, సుమలత, హేమలత, వీరలక్ష్మి ✓, హేమ, రజిత, జయసుధ, ధన్విక, రవి, పాపక్క లు పాల్గొన్నారు.

# ఘనంగా ముద్దు రామకృష్ణయ్య 118వ జయంతి వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:
ముద్దు రామకృష్ణయ్య మెమోరియల్ సేవాసదన్ అధ్యక్షులు సురేష్ శివశంకర్ ఆధ్వర్యంలో పితాజి ముద్ర రామకృష్ణయ్య 118 వ జయంతి వేడుకలు జగిత్యాల పట్టణంలోని వర్తక సంఘంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పితాజి ముద్ర రామకృష్ణయ్య చిత్రపటానికి శిష్యులు అభిమానులు పూలమాలలు వేసి నివ్వ నివాళులర్పించారు అనంతరం పలువురు మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత స్థానం విద్యాబుద్ధులు నేర్పిన గురువులదేనని విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపేది గురువులేనని ఉపాధ్యాయులు అందించిన విజ్ఞానంతోనే పునాసస్థాయిలోకి ఎదగడానికి దోహ పడుతుందని కొనియాడారు ఏడు దశాబ్దాల క్రితం జగిత్యాల మల్టీపర్పస్ హై స్కూల్లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ముద్దు రామ కృష్ణయ్య గొప్ప మానవతావాది పండితుడు తత్వవేత్త అని విదేశాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విద్యా విధాన పద్ధతులను ఇక్కడి విద్యార్థులకు నేర్పించారనారుఅధ్యక్షులు సురేష్ శివ శంకర్ మాట్లాడుతూ ఇప్పుడు ఆయన శిష్యులు 70 సంవత్సరాల పైన ఉన్నవారే ఈ వయసులో ముద్దు



రామకృష్ణయ్య జయంతి ఉత్సవంలో పాల్గొనడం చాలా సంతోషం పత్రిక వారికి మీడియా వారికి ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో చంద్రమోళి సత్యయ్య బాబు రెడ్డి ఆనందం గంగరాజాం రవీందర్ గంగాధర్ మీసాక్ నీలకంఠం అంజయ్య నాంపల్లి నాగేందర్ రాధా కిషన్ శ్రీహరి ప్రభాకర్ ఆనందం రాజం కమలాకర్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

## బీర్‌పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఎండోమెంట్ సభ్యుల నూతన నియామకం

బీర్ పూర్ ప్రభాత వార్త:
జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ట్రస్ట్ బోర్డ్ నూతన కార్యవర్గాన్ని మూడేళ్ల కాలం పాటు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నియామకం అయిన ట్రస్ట్ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి తమ నియామకానికి సహకరించిన సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ట్రస్ట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు,మాజీ ఏఎంసీ ఛైర్మెన్ కొలుగురి దామోదర్ రావు,సుషీన్, అడేపు రవి , రవి గౌడ్,హరీష్,నక్కల రవీందర్ రెడ్డి,బక్కశెట్టి ఆంజనేయులు,బొలిశెట్టి గంగా రెడ్డి,కప్పల శ్రీకాంత్,ఆలయ నూతన ట్రస్టు సభ్యులు చేర్నేని శ్రీనివాస్, యశోద రమేష్ ,గుమ్మడి రమేష్, పూదారి గంగమని, చల్లా లక్ష్మణ్,



ధావన్ పెల్లి జగన్మోహన్, చెక్కపల్లి సత్యం, చల్ల లక్ష్మణ్, ఎనిగంటి సతీష్, చెట్టుపల్లి సత్యనారాయణ, చెన్న గంగాధర్,సామ్రాట్, భీమనాతి లవన్, అల్లెపు సురేందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త:





ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. పవిత్ర ధర్మగుండం వద్ద పుణ్య స్నానాలు ఆచరించి, క్యూలైన్ల ద్వారా ఆలయంలోకి ప్రవేశించి, కోడె మొక్కులు తీర్చుకొని స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలు కాంగ్రెస్ సంకల్పం

### తిరుమల ప్రభాకర్ రెడ్డి

బయ్యారం,ప్రభాత వార్త, అక్టోబర్ 19



బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలు కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుమల ప్రభాకర్ రెడ్డి అన్నారు.ఆదివారం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఇటీవల జీవో విడుదల చేయడం జరిగిందని,జీవోను హైకోర్టు తాత్కాలికంగా స్టే ఇచ్చిందని అన్నారు.బీసీలకు హక్కుగా లభించాల్సిన రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ కల్పించి బీసీలకు న్యాయం చేయాలని చూస్తున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయాన్ని జీర్ణించుకోలేని కొందరు వ్యక్తులు రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ వేశారని,కోర్టు జీవో పై స్టే విధించడం బాధకరమన్నారు.ఎన్ని అడ్డంకులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలుపై కట్టుబడి ఉందని బీసీల పట్ల ప్రభుత్వానికున్న చిత్తశుద్ధితో న్యాయంకోసం పోరాడి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అందించేవరకు కాంగ్రెస్ పార్టీ బీసీలకు అండగా ఉంటుందని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుందని అన్నారు. దొంగే దొంగా దొంగా అన్న చందంగా బిజెపివైఖరి ఉందని విమర్శించారు. బిసి సంఘాల బంద్ లో బిజెపి పార్టీ పాల్గొనడం సిగ్గు చేటని,ముమ్మాటికీ బిసి రిజర్వేషన్లు ఆపేదిబిజెపియేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వంపై అఖిలపక్ష పార్టీలను కలుపుకుని పోరాటం చేయాలని అన్నారు.బిసి సంఘాలు కూడా బిజెపి ప్రభుత్వంపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

## పేపర్ బాయ్ అజయ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

బయ్యారం,ప్రభాత వార్త,అక్టోబర్ 19
బయ్యారం మండలంలోని జగ్గు తండ గ్రామానికి చెందిన గోగుల అజయ్(15) ఈ నెల 8న డెంగ్యూ జ్వరంతో మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. పేపర్ బాయ్ గా పని చేస్తూ అజయ్ మృతి చెందడాని తెలుసుకున్న జిల్లాలోని వివిధ పత్రికల ఏజెంట్లు, బయ్యారం పత్రిక పాఠకులు కలిసి అజయ్ కుటుంబానికి తోచినంత సహాయం చేశారు.బయ్యారం ఏజెంట్ ద్వారా,పేపర్ డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ అధ్యక్షులు బిడుదుల గోపాల్ మృతుడి కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం అందించారు. అజయ్ మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ధర్మపురి వార్త

## నృసింహాలయంలో లక్ష్మీ పూజలు

ధర్మపురి, ప్రభాతవార్త:



దీపావళి పర్వదిన సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవ స్థానం ఆవరణలో గల అద్దాల మండపంలో ఆదివారం అమ్మవారికి వైభవంగా లక్ష్మీ పూజలు నిర్వహించారు. అర్చకులు, వేద పండితులు లక్ష్మీ సూక్తం, పురుష సూక్తంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పూజల్లో పాల్గొని అమ్మవారితోపాటు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, దేవస్థానం అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌డి పూర్తి చేసిన ధర్మపురి వాసి శ్రీనివాస్

ధర్మపురి, ప్రభాతవార్త:



కొడంగల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్న ధర్మపురికి చెందిన రాచకొండ శ్రీనివాస్ పీహెచ్డీ పొటీ చేయగా, డాక్టరేట్‌ను అందించినట్లు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ ఎస్ లక్ష్మీ భవాని ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీనివాస్ వృక్ష శాస్త్ర సహాయ ఆచార్యులుగా విధులు నిర్వహి స్తుండగా, స్టడీ ఆఫ్ బయోయాక్టివ్ కాంపౌండ్స్ ఆఫ్ మెడిసినల్ ప్లాంట్స్, ట్రెడిషనల్లీ యూస్డ్ ఫర్ జాండీస్, రీనల్ కాలుకులై అండ్ బోన్ సెట్టింగ్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై తన సిద్ధాంత గ్రంథాన్ని ప్రొఫెసర్ కు సమర్పించారు. అలాగే శ్రీనివాస్ పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్‌లో పరిశోధన పత్రాలను సైతం ప్రచురించారు. డాక్టరేట్‌ను అందుకున్న శ్రీనివాసును,తాను విధులు నిర్వహి స్తున్న కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు అభినందిస్తూ సన్మానించారు.

## నూతన నియామకం

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణానికి చెందిన 1998-99 ఎస్ఎస్సి మిత్ర బృందం అధ్యక్షుడిగా తాళ్లపెల్లి సురేందర్ గౌడ్‌ను తమ మిత్రబృంద సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ధర్మపురి పట్టణంలో 1998-1999 మిత్ర బృందం సభ్యులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. సదరు మిత్రబృందం సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ఎండి షబీర్, ప్రధాన కార్యదర్శి సంగెం సురేష్, కోశాధికారి సాధు సంతోష్, సలహాదారులుగా గంగాధరి మహేష్, చల్ల శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తమ బాల్య జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గత కొంతకాలం నుండి సదరు మిత్రబృందం సభ్యులు పలు సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోగా, ఇకనుండి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరి కిరణ్ కుమార్, గౌరవ అధ్యక్షులు మ్యాన పవన్ కుమార్, మిత్ర బృందం సభ్యులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్19 :
మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ మణుగూరు వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు. గ్రామస్తులకు షుగర్, బీపీ పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు అందజేశారు.

# వైభవంగా సాగిన జగద్గురులు శృంగేరి పీఠాధిపతి విధుశేఖర స్వామి పర్యటన

- ఘన స్వాగతం పలికిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,

-దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలో శృంగేరి పీఠాధిపతి విధుశేఖర స్వామి పర్యటన ఆదివారం సాయంత్రం వైభవంగా కొనసాగింది. వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్‌కు చేరుకున్న స్వామిజీకి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఘన స్వాగతం పలికారు. రాజరాజేశ్వర స్వామి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం తెలంగాణ చౌక్ నుంచి రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు ఆయన యాత్ర కొనసాగింది. స్వామిజీకి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకగా, పట్టణ భక్తులు పూల వర్షం కురిపించారు. ఊరేగింపు కేరళ డప్పు వాయిద్యాల పట్టణ ఒగ్గు కళాకారుల నృత్యాల నడుమ సాగింది. పాద దూళి పూజ అనుగ్రహ భాషణం చంద్రమౌళీశ్వర పూజ నిర్వహించారు. స్వామిజీ వేములవాడలోనే బస చేస్తారు. సోమవారం ఉదయం స్వామివారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం బీమేశ్వర ఆలయం పక్కన శృంగేరీ మఠంలో కుంభాషేకం చేస్తారు. ఉదయం 11గంటలకు భక్తులకు స్వామివారి పాదుకా పూజ దీక్షవందనం, జగద్గురువు దర్శనం ఉంటుంది.

# ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల విద్యాపరమైన సంక్షోభంపై వెంటనే చర్యలు తీసుకోండి

-డిప్యూటీ సిఎం, మంత్రికి లేఖలు పంపిన

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల విద్యాపరమైన సంక్షోభంపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సిఎం మల్లుభట్టి విక్రమార్క, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పంపించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీమ్ (బిఎఎస్ఎస్) కింద చదువుతున్న దాదాపు 25వేల మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ప్రభుత్వం చెల్లింపులు ఆలస్యం కావడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొంతమంది పిల్లల తల్లిదండ్రులు వచ్చి తనకు స్వయంగా విజ్ఞప్తి చేశారని తెలిపారు. ప్రభుత్వం నుంచి సుమారు రూ.200 కోట్లు బకాయిలు ప్రైవేట్ పాఠశాలలకు చెల్లించాల్సి ఉందని, ఈ ఆలస్యంతో పాఠశాలలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తూ తరగతులకు అనుమతించకపోవడం, హెచ్చరికలు ఇవ్వడం, సదుపాయాలను నిలిపివేయడంవంటి చర్యలు తీసుకుంటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో పేద, వెనుకబడిన కుటుంబాలు తీవ్ర సమస్యల్లో ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు పెండింగ్ రీయింబర్స్‌మెంట్‌లను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థుల విద్యలో అంతరాయం కలగకుండా చూడాల న్నారు. బిఎఎస్ఎస్ పథకం కింద ఉన్న పాఠశాలలకు ఆదేశాలు ఇవ్వా లని, చెల్లింపులు లేవన్న కారణంతో విద్యార్థుల ప్రవేశం లేదా తరగతులను నిరాకరించకూడదని, భవిష్యత్తులో నిధుల విడుదలకు పారదర్శకమైన, సమయబద్ధమైన విధానం రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించి విద్యార్థుల భవిష్యత్తు రక్షణకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.



# జగిత్యాల జిల్లాలో మద్యం షాపుల నిర్వహణ కొరకు దరఖాస్తుల స్వీకరణ

-అక్టోబర్ 23 వరకు గడువు పొడగింపు

-అక్టోబర్ 27న డ్రా పద్ధతిని ఎంపిక

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ 2025 -2027 లైసెన్స్ పీరియడ్ గాను మద్యం షాపుల నిర్వా హణకు దరఖాస్తుల కు ఈనెల 23 వరకు పొడిగించారు. జగిత్యాల జిల్లా లో గల మొత్తం 71 మద్యం షాపు లకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు కాగా ఇట్టి షాపులకు మొత్తం 1834 దరఖాస్తులు రాగా వివిధ కారణాలచే ఎక్సైజ్ కమీషనర్ దరఖాస్తులను సమర్పించడానికి గడువును 2025 అక్టోబర్ 23 వరకు పొడిగించారు కావున ఆసక్తి గల అభ్యర్థులు 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆదార్ కార్డ్, పాన్ కార్డ్, సామాజిక వర్గం నకు కేటాయించబడిన షాపులకు దరఖాస్తు చేసుకొను అభ్యర్థులు కుల ధృవీకరణ పత్రం, నాన్ రిఫండెబుల్ దరఖాస్తు రుసుమునకు గాను రూపాయలు 3,00,000 ల డీ.డీ. లేదా చలాన్ దరఖాస్తు తో పాటుగా జగిత్యాల ధరూర్ క్యాంపులో గల జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ నందు దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లో సమర్పించాలని తెలిపారు మరిన్ని వివరాల కొరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్, జగిత్యాల 8712658824 ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్, ధర్మపురి 8712658825 ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్, మెట్ పల్లి 8712658826 ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్, జిల్లా టాస్క్ ఫోర్స్, జగిత్యాల 8712658823 నెంబర్లను సంప్రదించాలని కోరారు దరఖాస్తుల ప్రక్రియ ముగిసిన తరువాత జిల్లా కలెక్టర్ ద్వారా 2025 అక్టోబర్ 27 న డ్రా పద్దతి ద్వారా ఎంపిక ప్రక్రియ విరూపాక్షి గార్డెన్స్, జగిత్యాల యందు నిర్వహించనున్నారు.

# రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్

-కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో జువ్వాడి

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :



రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లోనే మొక్కజొన్న పంటను విక్రయించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కోరారు. ఆదివారం మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇన్చార్జి జువ్వాడ నరసింహారావు తో కలిసి చైర్మన్ కూన గోవర్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న మద్దతు ధరకు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు విక్రయించాలని కోరారు. దళారులను నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తిప్పిరెడ్డి అంజిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొమిరెడ్డి తిరుపతిరెడ్డి, ఏఎంసీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, సూపర్వైజర్ హరికృష్ణ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జట్టిలింగం మాజీ పట్టణ అధ్యక్షులు కుతుబుద్దీన్ పాషా, మార్కెట్ కమిటీ సభ్యులు, హమాలీలు దడువాయి కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ అని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు అర్నకొండకు చెందిన పలువురు టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో ఇచ్చిన అన్నిటిని నెరవేర్చిందని స్థానిక సంస్థలలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారుఈ సందర్భంగాచొప్పదండి మండలం అర్నకొండ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకురాలు మాజీ ఉప సర్పంచ్ తమ్మడి అనిత శ్రీనివాస్ మాజీ వార్డ్ సభ్యులు కుక్కల స్వప్న శ్రీనివాస్ తో పాటు పలువురు బి ఆర్ ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేస్తున్న ప్రజా సేవకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా కష్టపడాలని కష్టపడిన ప్రతి కార్యకర్త కు సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప ఆర్నకొండ గ్రామ శాఖ అధ్యక్షులు గడమల్ల గంగారం మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మచ్చ రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సంఘం అధ్యక్షులు కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రామగుండం అభివృద్ధే ప్రథమ లక్ష్యం

-రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

-వ్యాపార సముదాయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం అభివృద్ధే ప్రథమ లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ తెలిపారు. గోదావరిఖని బస్టాండ్ సమీపంలో ఇటీవల నిర్మించిన వ్యాపార సముదాయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇబ్బడి మబ్బడిగా ఉన్న వ్యాపార సంస్థలను తొలగించి ప్రస్తుతం ప్రణాళిక బద్ధంగా వ్యాపార సంస్థలను ఏర్పాటు చేశామన్నారు. అభివృద్ధి విషయంలో ఎవరెన్ని అడ్డంకులు వేసిన ఊరుకునేది లేదన్నారు. అంతేకాకుండా ప్రధాన పట్టణ ప్రధాన చౌరస్తాలో ప్రత్యేక వ్యాపార సముదాయాలు, ప్రత్యేక విశాలమైన రహదారులు, ఓల్డ్ అశోక్ వద్ద కాంప్లెక్స్, పాత మున్సిపల్ ఆఫీస్ వద్ద ప్రత్యేక సముదాయం, ఫైవింక్లైన్ ఏరియా, తిలక్ నగర్‌లో కాంప్లెక్స్ నిర్మాణాలను చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

# ప్రతి దీపం ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాల కాంతులు నింపాలి

-జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఈ దీపావళి పండుగ దీపాల కాంతులు చీకట్లను తొలగించి మీ జీవితంలో కొత్త ఆశల్ని నింపి, మీకు అత్యంత సంతోషాలు మరియు విజయాలను అం దించాలని కోరుకుంటూ జిల్లా ప్రజలకు హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.